హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

304392

ఉదయం *

హైదరాబాదు
బుధవారం
9 7 - 1975

THE ANDHRAPATRIKA
Regd, H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 62
సంచిక : 98
పుటలు : 4
వెల: 25 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

శుభ సమయములకు
చక్కని బహుమతులు
ప్రతి దంగారు, వెండి
నగ పీ పాత్ర పైగల
మా పేరు శ్రేష్ఠతకు
పర్యాయపదమునకు
సాక్షి పూచీ
బాపాలాల్ & కం.,
నగలు చేయువారు, రత్నాల బజారు, మద్రాస్-3.

విద్యా శాఖలో కొత్త విభాగాల ఏర్పాటు: అధికారుల నియామకం

హైదరాబాద్, జులై 8 : విద్యాశాఖ డైరెక్టరేటును స్కూలు విద్యా విభాగం, ఉన్నత విద్యావిభాగం, అంటూ రెండుగా విభజించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది.

ఇప్పటి విద్యాశాఖ డైరెక్టరేట్‌ను వర్తమాన మూలంగా అధికారాల విభజన జరిపి మరింత సమర్థవంతంగా అది పనిచేసేటు చూడాలని ప్రభుత్వం భావించింది. ఇప్పటి డి. పి. ఐ. కనుంచి పాఠశాల విద్యా విషయాలు డైరెక్టరుగా వ్యవహరిస్తారు. స్కూల్ విద్య డైరెక్టరేట్ చాలా విస్తృతమయినది గాను, దాని విధులు ఎక్కువగాను ఉన్నందున దానికి స్కూలు విద్యా విషయాల అదనపు డైరెక్టరు నియామకం అవుతారు. ఆయన ప్రాథమిక విద్యపై అధ్యక్షం వహిస్తారు.

డి. పి. ఐ. శ్రీ వి. రామచంద్రన్ ఉన్నత విద్యా విభాగం డైరెక్టరుగా నియమించబడ్డారు. ఆయన కళాశాల విద్యా విషయాలపై అధ్యక్షం వహిస్తారు. ప్రస్తుతం జాయింటు డైరెక్టరుగా వున్న శ్రీ పి. ఆదినారాయణ ప్రమోట్ అయారు ఆయన పాఠశాల విద్యా విషయాల డైరెక్టరుగా వ్యవహరిస్తారు. ఇంటర్మీడియటు విద్యా విషయాల మండలి కార్యదర్శి శ్రీ జి.గోపాల్ కృష్ణన్ డైరెక్టర్ హైదాకు ప్రమోట్ అయారు. ఆయన ఉన్నత స్కూలు విద్యా విషయాల డైరెక్టరుగా వుంటారు. శ్రీమతి ఖదీజా బేగం స్కూల్ విద్యకు అడిషనల్ డైరెక్టరుగా ప్రమోట్ అయారు.

అధ్యక్ష పదవికి పోటీ: ఫోర్డ్ ప్రకటన

వాషింగ్టన్, జూలై 8 : వచ్చే ఏడాదిలో జరుగనున్న అమెరికా అధ్యక్ష పదవికి తాను పోటీ చేయదలిచామని అధ్యక్షులు శ్రీ ఫోర్డ్ నేడు ప్రకటించారు. విలేకరులకు తమకార్యాలయానికి ఆహ్వానించి ఈ నిర్ణయాన్ని తెలియజేశారు.

మూడు నిమిషాలలో ఈ ప్రకటన ముగిసింది., "నా కుటుంబం మిత్రులు గట్టిమద్దతుతో నేను నా అభ్యర్థిత్వం గురించి ప్రకటిస్తున్నాను" అని ఆయన చెప్పారు.

శ్రీ ఫోర్డ్ ఏడాది క్రితం శ్రీ నిక్సన్ రాజీనామా వలితంగా అధ్యక్షపదవి స్వీకరించారు. అంతకుమునుపు అమెరికా ఉపాధ్యక్షులుగా వున్నారు.

హోటళ్ళలో భోజన రేట్ల ప్రదర్శన

న్యూఢిల్లీ, జులై 8 : బస్సు స్టాండ్‌ల హోటళ్ళతప్ప మిగిలా హోటళ్ళన్నీ భోజనాల రేట్లను బాగా కనిపించేట్లు ప్రదర్శించాలని తక్షణం ఉత్తరువులను జారీ చేయాలని పరిశ్రమలు, పౌరసప్లయ్ మంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలన్నిటికీ విజ్ఞప్తి చేసింది.

లక్ష, అంతకుపైగా జనాభావున్న పట్టణాలలోని హోటళ్ళు, ఫలహారశాలలన్నిటికీ ఈ ఉత్తరువు వర్తిస్తుంది. నగరాలవారీగా ఈ రేట్ల వివరాలను తెల్పవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు అధికార ప్రకటన తెల్పింది. అధికారరీత్యా కాని మామూలుగా కాని ధరల కంట్రోలులేని వస్తువుల విషయంలో ప్రదర్శించబడిన ధరను గిరాకి భావించాలని, బేరాలు ధరలు ఎక్కువగా ఉన్నప్పుడు ఈ ధరను తీసుకోవచ్చునని, ఇటువంటి సందర్భాలలో భోజనరేటు ప్రదర్శించబడిన రేటుకన్నా తక్కువగా వుండవచ్చునని కేంద్ర ప్రభుత్వం తన ఉత్తరువులో స్పష్టం చేసింది.

సుప్రీంకోర్టులో ప్రధాని రికార్డులు దాఖలు

న్యూఢిల్లీ, జులై 8 :అలహాబాదు హైకోర్టు తీర్పుపై ప్రధాన శ్రీమతి ఇందిరాగాంధి అప్పీలుకు సంబంధించిన రికార్డులన్నిటినీ ఆమె తరపు న్యాయవాది నేడు సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో దాఖలు చేశారు.

ఈ రికార్డులన్నీ కనివినీ ఎరుగనంతగా నేగంగా సిద్ధం చేయబడినాయి. మొత్తం అచ్చులో 1,253 పేజీలు గల ఈ రికార్డులు 4 సంపుటాలుగా సమర్పించబడినాయి. అలహాబాదు హైకోర్టులో దాఖలు చేయబడిన కొన్ని హిందీ పత్రాల అనువాదాలు కూడా ఇందులో వున్నాయి. సుప్రీంకోర్టు గుర్తించిన అనువాదకులు వీటిని ఇంగ్లీషులోకి అనువదించారు.

సుప్రీంకోర్టు శలవు కాలపు న్యాయమూర్తి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ ఈ రికార్డుల సమర్పణకు జులై 10వ తేదీని గడువు పెట్టారు. గడువు లోపలే రికార్డులను సిద్ధం చేసే పని పూర్తి అయిపోయింది.

వేసవి శలవులు ముగిసిన అనంతరం జులై 14న సుప్రీంకోర్టు ఈ అప్పీలును పరిశీలించగలదు. డివిజన్ బెంచిలో అప్పీలుపై వివారణకు సుప్రీంకోర్టు తేదీనినిర్ణయించనున్నది.

సభాపతి ధిల్లాన్

న్యూఢిల్లీ, జూలై 8: లోక్‌సభసభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ అలసట వల్ల బాధపడుతున్నారని విశ్రాంతి తీసుకోవలసినదిగా ఆయనను కోరటం జరిగిందని వెల్లింగ్టన్ ఆస్పత్రి ప్రతినిధి ఒకరు చెప్పారు.



అటవీశాఖ మంత్రి శ్రీ ఇబాహీం అలీ అన్సారీ ఉదయం చాంద్రాయణగుట్టలోని రక్షణశాఖ లేబొరేటరీలో వన మహోత్సవం ప్రారంభించిన దృశ్యం. అడవుల చీఫ్ కన్సర్వేటరు శ్రీ పి. ఎస్. రావు, ఏర్ కమాండర్ వి. ఎస్. నారాయణ కుడివైపున నిలబడి వున్నారు.

"రు. 500 జీతంగల ఉద్యోగాలకు పత్రికా ప్రకటనలు ఇవ్వరాదు"

హైదరాబాద్, జులై 8: నెలకు రు.500 జీతంవున్న ఉద్యోగులకోసం పత్రికలలో ప్రకటనలు యివ్వనవద్దని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని కార్పొరేషన్‌లలో మరి కేంద్ర రంగము, ప్రైవేటు రంగాలలోని సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది.

ఈ ఉద్యోగాలకు రిక్రూట్‌మెంటు ఉద్యోగ సాధక కేంద్రాలద్వారా జరగాలని ఉత్తరువు చేయబడింది.

ఒక భాషకే దరఖాస్తుదారులను పంపేటప్పుడు అభ్యర్థుల సంఖ్యను నలుగురికి పరిమితం చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలన జరిపిన మీదట రాష్ట్రం లోని ఉద్యోగ సాధక కేంద్రాలకు సలహా యిచ్చింది. అభ్యర్థులను తిరస్కరించే సందర్భాలలో ఉద్యోగాలిచ్చే సంస్థల కారణాలు పేర్కొనవలసి వుంటుంది.

కొద్దికాలపు ఉద్యోగానికి అక్కడికక్కడ అభ్యర్థులను పంపే పద్ధతిని ఆపివేయవలసినదిగా కూడా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

అక్కడికక్కడ అభ్యర్థులను పంపేపద్ధతి ద్వారా కొన్ని సంస్థలు తమ స్వంత అభ్యర్థులను రాబట్టుకున్న సందర్భాలు కొన్ని ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లు పేర్కొన బడింది. ఈ పద్ధతి క్రింద ఉద్యోగ సాధకకేంద్రాకు కొద్దికాలపు ఉద్యోగాలకు సీనియారిటీని త్రోసివుచ్చి అప్పటి కప్పుడు లభ్యమైన అభ్యర్థుల పేర్లను పంపవచ్చునని ప్రభుత్వం సూచించింది.

సీనియారిటికి ఖచ్చితంగా అంటిపెట్టుకొని కొని వుండవలసినదిగా ప్రభుత్వం, సంస్థలకు ఉత్తర్వులు చేసింది.

ఈ ఉత్తరువులను పాటించని పక్షంలో ఉద్యోగాలకు అభ్యర్థులను నియమించేవారు కార్యాలయాలని హెచ్చరించింది.

రష్యా ప్రతినిధి చర్చలు

న్యూఢిల్లీ, జులై 8: రష్యా విదేశీ ఆర్థిక సంబంధాల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి. ఇ. అలెక్సాన్డ్రోవ్ నేడు ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ వాడాద్‌ఖాన్‌తో చర్చలు జరిపారు. ఈయన భారత్‌లో పదిరోజులు వుంటారు.

ఆగస్టు 1 నుంచి కొత్త రూపాయి నాణాలు

న్యూఢిల్లీ, జులై 8 : కొత్తరూపాయి నాణేలు రిజర్వుబ్యాంకు కార్యాలయాలద్వారా ఆగస్టు 1 నుంచి చెలామణిలోకి విడుదల చేయ బడుతాయి. ఇవి రాగి—నికెల్ మిశ్రమం రూపంలోతయారయిన నాణెములు. రూపాయి నోట్లతో పాటు తొడుగా ఇవి చెలామణి అవుతాయి. వేరికరకం రూపంలో తయారయిన నాణెములు కావాలని సూచనలు వచ్చినందున ఇవి ప్రవేశ పెట్టబడుతున్నాయి.

ఈ క్రొత్తనాణెం గుండ్రంగా వుంటుంది. వ్యాసం 28 మి. మీ. బరువు 8గ్రా. దీనిలో 75 శాతం రాగి 25 శాతం నికెల్. అశోక స్తంభం యొక్క సింహం చిహ్నం మధ్య భాగంలో కనుపిస్తుంది. హిందీలో "భారత్" ఆంగ్లంలో "ఇండియా" అనే పదములు రెండు వైపుల చెక్కబడి వుంటాయి. అంతర్జాతీయ అంకెలలో నాణెం విలువ రెండు వైపుల సూచించబడుతుంది. పైన హిందీలో 'రుపయా' అని ఆంగ్లంలో దిగువన 'రుపీ' అని కనిపిస్తాయి. దీని క్రిందసంవత్సరం ముద్రించబడి వుంటుంది. రెండు వైపుల అంచుల వెంట ముత్యాల అల్లిక వరుస కనిపిస్తుంది.

ఈ క్రొత్త నాణెములు ఆగస్టు 1 నుంచి రిజర్వు బ్యాంకు శాఖలలోపాటు ప్రభుత్వ ట్రెజరీలు, సబ్ ట్రెజరీలు, తదితరరిజర్వు బ్యాంకు ఉప సంస్థలనుంచి చెలామణికి విడుదలవుతాయని ఆర్థికశాఖ ప్రకటించింది.

ఈ నాణెముల అంచుల పన్నగా నగిషీ చేయబడి వుంటుంది.

ఆనందమార్గ్ హత్య కేసుపై నేడే తీర్పు

పాట్నా, జులై 8 : ఆనందమార్గ్ హత్యకేసుపై విచారణ జరుపుతున్న స్పెషల్ జుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ ఎస్. ఎస్. గుప్తా రేపు తీర్పు ఇవ్వనున్నారు.

అప్రూవర్ మహానంద్‌ను క్రాస్ ఎగ్జామిన్ చేయడానికి ఈ కేసులో నిందితులు అయిదుగురిలో నలుగురు నిరాకరించినమీదట ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

ఆనందమార్గ్ సంస్థ నిషేధించబడినందువల్ల సంస్థ ప్రతినిధులతోతాము సంప్రదింపులు జరిపే అవకాశంలేకుండా పోయినదని, అందువల్ల అప్రూవర్‌ను క్రాస్ ఎగ్జామిన్ చేయబోమని నిందితుల నలుగురు చెప్పారు.

నిందితులు: అయిదుగురిలో ఆనందమార్గ్ సాధకుడు ప్రభాత్ రంజిత్ సర్కార్‌కూడావున్నారు. మార్చి 21 తేదీ నల్లిపోయిన ఆరుగురిని 1970 లో హత్య చేశారన్నది వీరిపై గల అభియోగం.

రోడ్డు కార్మికుల వేషాల్లో చైనా సైనికులు

కాఠ్మాండూ, జులై 8 : నేపాల్, లావోస్‌లలో రహదార్ల నిర్మాణం సాగిస్తున్న చైనీస్ బృందాలు నిజానికి మారు వేషంలో వున్న సైన్యమేనని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్‌డా తెలిపింది.

చైనా "విస్తరణ వాద లక్ష్యాలు సమీక్షిస్తూ ఈ లక్ష్యాల సాధనకు పెకింగ్ తన సైన్యాన్ని ఉపయోగించుకోవడానికి వెనుకాడడం లేదని వ్రాసింది. ఇందుకు సాక్ష్యం నిరుడు పారాసెల్, స్ప్రాట్లీ దీవులపై తీసుకున్న సాయుధ చర్యేనని వివరించింది. దక్షిణ వియత్నాంలో వమురు గనులున్న ఈ దీవులను చైనా కైవశం చేసుకున్నది.

లావోస్ ప్రజలు అచట రహదార్లు నిర్మించే చైనా బృందాలను "వడి మూకలు"గా పిలుస్తున్నారని పాశ్చాత్య పత్రికలు వ్రాశాయి.

టాస్ విలేఖరి పైకేల్ యకోలెవ్ ప్రావ్‌డాలో ఈ సమీక్ష వ్రాశారు. ఇటీవల బర్మా సైన్యం పెకింగ్ అనుకూల కొండజాతులలో జరిపిన ఘర్షణను నాగ, మిజో, వేర్పాటు వాదులను రెచ్చగొట్టి సహాయం ఇవ్వడాన్ని ప్రస్తావించారు.

రాజ్‌నారాయణ తరపున కాస్ అప్పీలు దాఖలు

న్యూఢిల్లీ, జులై 8: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పై దాఖలు చేయబడిన ఎన్నికల దావాలో పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజ నారాయణ తరపున నేడు సుప్రీం కోర్టులో క్రాస్ అప్పీలు దాఖలు చేయబడింది.

ఈ ఎన్నికదావాలో అలహాబాద్ హైకోర్టు తనకు వ్యతిరేకంగా నిర్ణయించిన అంశాల విషయంలో హైకోర్టు యిచ్చిన తీర్పు పై శ్రీ రాజనారాయణ క్రాస్ అప్పీలు దాఖలైంది.

ఈ దావా నివారణకు గురించి ఆదేశాలు జారీ చేయటంకోసం శ్రీమతి గాంధి అప్పీలు జులై 14న సుప్రీంకోర్టులో పరిశీలనకు రానున్నది.

వాతావరణం

హైదరాబాదు, జూలై 8: జంటనగరాలలో వాతావరణం నేటి సాయంత్రం వరకు

వర్షపాతం---	6.7 మి. మీ.
గాలిలో తేమ	88 శాతం
గరిష్ఠ ఉష్ణోగ్రత	77 సా. హి.
కనిష్ఠ ఉష్ణోగ్రత	69.80 సా. హి

ఆంధ్రప్రదేశ్ కోస్తాలో వర్షం బాగాపడుతున్నది. నిడదవోలులో 7 సెంటీ మీటర్ల వర్షం కాగా నాడులో 5.3 సెంటీ మీటర్ల వర్షం పడింది. జులై 10వరకు వాతావరణ సూచన ఆంధ్రప్రదేశ్ కోస్తాలోను, తెలంగాణాలోన వర్షం లేదా చెరువులలో జల్లులు బాగా విస్తృతంగా పడవచ్చు.

వచ్చే 48 గంటల్లో ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తాలోను, తెలంగాణాలోను చెదరు వాటు గా పెద్దవర్షం లేక చాలా పెద్దవర్షం కురియవచ్చు.

ఆర్యభట్టలో విద్యుత్ లోపం వల్లమూడు ప్రయోగాలు రద్దు

న్యూఢిల్లీ, జులై 8: ఆర్యభట్ట ఉపగ్రహంలోని పద్నాలుగు విద్యుత్ రెగ్యులేటర్లలో ఒకటి సరిగా చేయడంలేదని, అందువల్ల ఆర్యభట్ట చేయవలసిన మూడు వైజ్ఞానిక ప్రయోగాలను ఆపివేయడమైందని నేడు అంతరిక్ష శాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘ సమావేశంలో తెల్పబడింది.

ఈ లోపమైన రెగ్యులేటర్ విద్యుదుత్పత్తి జీరోకు తగ్గిపోయినందున శాస్త్రజ్ఞులు ఈ ప్రయోగాలను విరమించారు.

ఈ ప్రయోగాలు జరగడానికి ఇటీవల కొన్ని ప్రయత్నాలు జరిగాయి కాని అవి ఫలించ లేదు. రెండు నెలల తర్వాత మళ్లీ ప్రయత్నించి చూస్తారు. అప్పుడు సోలార్ పేనల్స్‌లో విద్యుదుత్పత్తి పెరగగలదని అనుకుంటున్నారు.

సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత వహించారు.

శాస్త్రజ్ఞులు ఇచ్చినంగ నిర్ధారణ చేసిన సిమ్యులేటర్ ప్రాజెక్టు డైరక్టరు రెగ్యులేటరు పరిగా పనిచేయడంలేదని తెల్పారు.

ఎక్స్‌రే పరికరాలు ఆకాశంలో ఎక్స్‌రేను జనియజేసే వస్తువులను కనుగొన్నట్లు ప్రాథమిక పరిశోధన వల్ల తెలిసిందని, కాని అవి లోగడ తెలిసిన వస్తువులో, కొత్తవో నిర్ధారించవలసి వున్నదని సమావేశంలో తెల్పబడింది.

శాస్త్ర ప్రయోగాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే విద్యుత్ జనరేటర్ పనిచేయకపోవడం వల్ల వైజ్ఞానిక ప్రయోగాలు విషయంలో మాత్రమే ఆర్యభట్ట విఫలమైంది.

ఆర్యభట్ట యాత్రలోని ప్రధాన లక్ష్యాలు చాలావరకు నెరవేరాయి. ఉష్ణగమ్య సాంకేతిక విజ్ఞానానికి సంబంధించిన అమూల్యమైన సమాచారాన్ని ఆర్యభట్ట సేకరించింది. ఆర్యభట్టను ప్రయోగించడంలోని ప్రధానిక లక్ష్యం ఇదే.

రెండవ భారత ఉపగ్రహాన్ని రష్యా 1977 — 78 లో ప్రయోగిస్తుంది. ఈ ప్రయోగం తాలూకు వివరాలను రూపొందిస్తున్నారు. కాని ఈ ఉపగ్రహం పెరిసెప్ కెమెరాలు, మైక్రోవేవ్ రేడియో మాపకర్లను తీసుకు వెళ్తుందని అనుకుంటున్నారు.

వ్యవసాయం, అటవీ పరిశ్రమ, మైదానాలు, వరదలు వస్తువులు, సముద్రాలు తెలుసుకోవడం మొదలైన రంగాలకు సంబంధించిన సమాచారాన్ని ఈ ప్రయోగం అందించగలదని సమావేశంలో తెల్పబడింది.

"అలా పనిపాటూ లేక దోమలిచంపటం బాగా అలవాటయిందిగా మీకూ, జంట నగరాలలో దోమల బెడద నివారణ కార్యక్రమంలో ఏదన్నా పని దొరక్కపోదు. ప్రయత్నించండి.

శ్రీ ఆనం వెంకటరెడ్డి

హైదరాబాద్, జూలై 8: నీటిపారుదలశాఖామంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ఈ నెల 10 న నెల్లూరు వెళ్తారు. తిరిగి 13 న హైదరాబాదు చేరుకుంటారు.

ఇంటికి నిప్పుపెట్టి 5 గురిహత్య: 12 మందికి యావజ్జీవ శిక్ష

(స్వకీయ నిలేఖిని)

కర్నూలు, జులై 8 : ఆదోని తాలూకా పశ్చాపాడు గ్రామానికి సంబంధించిన హత్య కేసులో 12 మందికి యావజ్జీవ కారాగారశిక్ష వేస్తూ కర్నూలు అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ నారాయణరెడ్డి నిన్న తీర్పు చెప్పారు. మరో తొమ్మండుగురిపై నేరం రుజువు కాలేనందున నిడిచిపెట్టేశారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం: 1974 ఆగస్టు 24 వ తేదీన సుమారు 21 మంది పట్టనిరుద్దగా సమావేశమయ్యారు. పాశ్చాపాడు గ్రామస్థులైన నడిమింటి నరసిరెడ్డి, కుమ్మరి పెద బజారి అనే వ్యక్తులను హత్య చెయ్యాలని నిర్ణయించుకున్నారు. వారు మారణాయుధాలతో బయలుదేరి రాత్రి ఇద్దరినీ వెంటాడారు. ప్రాణభయంచేత ఈ యిద్దరూ తిమ్మారెడ్డి అనే అతని యింట్లో దాక్కున్నారు. బయటికి రావలసిందిగా ముఠా భయపెట్టింది. వాళ్లు బయటికిరాలేదు. వారికి నాయకత్వం వహించిన పేరుంటి వాగిరెడ్డి తిమ్మారెడ్డి యింటికి నిప్పు ముట్టించారు. నరసిరెడ్డి, బజారి, తిమ్మారెడ్డి, భార్య ఆళ్లమ్మ, కనూర్తె చిన్న లక్ష్మి, నాకరు లక్ష్మమ్మ అంతా ఆ మంటల్లో కాలి బూడిద అయ్యారు,

మారణాయుధాలు గురించినందుకు, యింటికి నిప్పు ముట్టించినందుకు, హత్య చేసినందుకు ఈ ముఠాపై పోలీసులు కేసు పెట్టారు.

వాల్తేరులో దోపిడి

విశాఖపట్టణం, జులై 8: ఆంధ్రయూనివర్శిటీ సమీపంలోని చిన్నవాల్తేరులో నేడు పట్టపగలు పెద దోపిడీ జరిగింది.

ఇద్దరు వ్యక్తులు ఒక ధనవంతుడి ఇంట్లో పొరపడి 40 వేల రూపాయలు దోచుకొని మిట్టమధ్యాహ్నం వేళ పరిపోయారు.

ఇంజనీరింగ్ చదువుతుంటున్న అతని కుమారుడు దొంగలను ఎదిరించబోగా వారతన్ని కత్తితో పొడిచారు.

ఇక్కడి జనరల్ ఆసుపత్రిలో ఆ యువకు గ్లో చేర్చారు. అంతే అతని కేసు ప్రమాదంలేదని డాక్టర్లు చెప్పారు.

పోలీసులు దొంగలకోసం గాలిస్తున్నారు.

సాక్షిని కొట్టిన సబ్ ఇన్‌స్పెక్టర్‌కు జుల్మానా

రాంచీ, జులై 8 : నేరాన్ని కప్పిపెట్టినందుకు, సాక్షిని బెదిరించినందుకు, కొట్టినందుకు ఒకసబ్ ఇన్‌స్పెక్టరుకు ఝర్కండ్ జుడిషియల్ మేజిస్ట్రేటు జుల్మానా విధించారు. నేరాన్ని కప్పిపుచ్చినందుకు రు. 500 సాక్షిని బెదిరించినందుకు రు. 100, కొట్టినందుకు రు. 100 జుల్మానావెయ్యవలసిందిగా మేజిస్ట్రేటు ఆ పోలీసు అధికారిని ఆదేశించారు. సాక్షిని బెదిరించినందుకు కొట్టినందుకు విధించబడిన జుల్మానాకట్టని పక్షంలో ఆ రెండు నేరాలకు చెరోనెలజైలు శిక్ష అనుభవించవలసి వుంటుంది.

ప్రాసిక్యూషన్ కథనం ఇది :

ఖర్‌బావో గ్రామంలోని ఒక ఇంట్లో దోపిడీ జరిగింది. ఆ దోపిడీపై దర్యాప్తు జరుపవలసిందిగా నిందితుడికి ఆదేశాలు వచ్చాయి. అతను ఎస్. కిపారీ అనే సాక్షిని ఇంకా ఇతరులనూ ఈ సందర్భంగా ప్రశ్నించాడు. కిపారీ నిందితుడికి ఇష్టంలేని కొన్ని విషయాలను చెల్లించవలసి వచ్చింది. అప్పుడు నిందితుడు ఆసాక్షిని తిట్టడమే గాక, కొట్టాడు.

న్యూయార్క్, జులై 8 :—

నోపెనింగు	48.95
క్లోజింగు	48.65

కరీంనగర్ జిల్లా అభివృద్ధి పథకాలు: నాయుడమ్మ అసంతృప్తి

న్యూఢిల్లీ, జులై 8 : శాస్త్రవిజ్ఞాన సద్వినియోగాలను ప్రజలకు సంబంధించేట్టే లక్ష్యంతో శాస్త్ర పారిశ్రామిక పరిశోధన మండలివారు చేపట్టిన కరీంనగర్ ప్రాజెక్టు నష్ట నగాక పడుతున్నందుకు మండల డైరెక్టర్ జనరల్ శ్రీ వై. నాయుడమ్మ తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

కరీంనగర్ ప్రాజెక్టును గురించి శ్రీ నాయుడమ్మ ఒక యింటర్వ్యూలో యిలా వివరించారు.

మా సంస్థ సంపాదించిన శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం సహాయంతో ఒక జిల్లాను స్వయంపోషకం చేయాలని నిర్ణయించాం. ఇందుకు ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన ఏదో ఒకటి లేదా కరీంనగర్‌ను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ఆర్థిక పరిస్థితి మెరుగుపడడానికి మూడేళ్ల క్రితం ప్రాజెక్టు ప్రారంభించడమైంది. ఈ ప్రాజెక్టులో మా మండలి అధ్యక్షులోని యిరవై రాష్ట్రాలు

చిల్లాలోని పదహారులను మా సంస్థ సన్నద్ధం చేసింది. నిపార్సులను రాష్ట్ర ప్రభుత్వానికి పంపాం.'

'కరీంనగర్‌లోని ప్రాజెక్టులను ఎన్నిక చేయాల్సింది, అసలు జరుపాల్సింది రాష్ట్ర ప్రభుత్వమే. ఆయా ప్రాజెక్టులను పరిశీలించి లాభ నష్టాలు లెక్కించటం మా పని.'

ప్రాజెక్టు అనుకున్నంత వేగంగా నుండుకు సాగటం లేదు. ఇలాంటి ప్రాజెక్టులకు కర్తవ్యనిష్ఠగల శాస్త్రజ్ఞులు అవసరం.'

'కరీంనగర్ ప్రాజెక్టులో పని చేసే శాస్త్రజ్ఞులకు ప్రోత్సాహం యిచ్చే నిమిత్తం పరిశోధనలు చేస్తున్న శాస్త్రజ్ఞులకు వేసులుబాటు నిచ్చేటట్టు ఆదేశాలు యివ్వాలని నిర్ణయించాం. కరీంనగర్‌లో కన్న చేసేంతకు ప్రత్యేకంగా శాస్త్ర పరిజ్ఞానం కలిగిన కొందరికి ఉద్యోగాలు యివ్వదలచాం.'

బడ్జెట్ కేటాయింపు లేకుండానే కరీంనగర్ ప్రాజెక్టుపై మా సంస్థ లక్షల కొద్దీ రూపాయలు వెచ్చించిందనే విమర్శ ఒకటి వుంది. ఈ ప్రాజెక్టుపై డబ్బుగా ఖర్చు పెట్టబోమని ఆదిలోనే విదితం చేశాం. అయితే ప్రాజెక్టుతో సంబంధం వున్న ప్రతి పరిశోధన సంస్థా సిబ్బంది ప్రయాణాలూ సర్వేలూ డబ్బు ఖర్చు చేయవలసి వచ్చింది. మరిన్ని నిధులు కోరాం. అవి మంజూరు కావలసివచ్చు.'

'కరీంనగర్ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మాతో సమన్వయంగా వ్యవహరించి మా సలహా ప్రయోజనాలను పొందుతున్నది. తక్కువ ఖర్చులో రోడ్డు గ్రామాలు నిర్మించే విషయంలో గల మా అనుభవం కరీంనగర్ జిల్లాకు ఎంతో ప్రయోజనకారి.'కరీంనగర్ జిల్లాతో పెంపొందించబడిన మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాను విస్తరించేయటం జరిగింది. ఇది మేము చేపట్టిన యిలాంటి ప్రాజెక్టులలో రెండవది

తమ సంస్థ మరో ఆరు నెలల లోపున ఆంధ్రప్రదేశ్‌లో పాలీటెక్నిక్ క్లినిక్ (సాంకేతిక వైద్యశాల) ఒక దానిని ఏర్పాటు చేయగలదనీ, పరిశ్రమలలోని దొంగలను గుర్తించి సలహాలు యివ్వటం ఈ క్లినిక్ ద్వారా జరుగుతుందనీ ఆయన అన్నారు.

రాష్ట్ర పాపు సిబ్బంది కేంద్ర మండలి సమావేశం వాయిదా

హైదరాబాద్, జులై 8: ఈ నెల 13 న పాల్కోండలో జరగవలసిన రాష్ట్ర పాపు సిబ్బంది కేంద్ర మండలి సమావేశం వాయిదా పడిందని హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్ ప్రకటిస్తున్నారు. ఎప్పుడు జరిగేదీ తర్వాత ప్రకటిస్తారు.

సిద్ధార్థ కాలేజి

టెక్నికల్ నగర్ (మొగల్‌రాజపురం) విజయవాడ-10

నిర్వాహకులు: ది అక అఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, విజయవాడ

జూనియర్ ఇంటర్మీడియెట్ క్లాసులకు ప్రవేశములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. 1975—76 సం నకు బాలురకు మాత్రమే ప్రవేశము గలదు.

తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో దిగువ తెలియపరచబడిన కోర్సులలో అనుభవజ్ఞులయిన అధ్యాపకులచే శిక్షణ యివ్వబడును.

పార్టు I — ఇంగ్లీషు
పార్టు II — తెలుగు లేక హిందీ
పార్టు III — దిగువ తెలియపరచిన కాంబినేషన్‌లలో ఒకటి.
i) లెక్కలు, ఫిజిక్స్ సైన్సులు
ii) బయోలాజికల్ సైన్సులు, ఫిజిక్స్ సైన్సులు
iii) ఫిజిక్స్ సైన్సులు, జీయాలాజీ (Geology
vi) లెక్కలు, కామర్స్, ఎకనామిక్స్
v) ఇండియన్ హిస్టరీ, ఎకనామిక్స్, ఫిజిక్స్/లాజిక్
iv) కామర్స్, ఎకనామిక్స్, ఫిజిక్స్ / లాజిక్

దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ కొరకు రు. 5 లు పెట్టి టెక్నికల్ నగర్ (మొగల్‌రాజపురం) విజయవాడ—10లో పెట్టబడిన కాలేజి ఆఫీసు నుండి 5—7—1975 నుండి పొందవచ్చును. పోస్టు ద్వారా దరఖాస్తులు పొందగోరువారు రు. 5 లు మనియార్డరు / పోస్టలు ఆర్డరు ద్వారా పెట్టినట్లయితే స్వంత చిరునామా కలిగి స్టాంపులు అంటించబడిన కవరు పంపాలి.

దరఖాస్తులు దీనికొనుటకు ఆఖరు తేది 19-7-75.

విజయవాడ
2—7—1975

అన్నే రాధాకృష్ణమూర్తి,
స్పెషల్ ఆఫీసరు.

గంటల పంచాంగం

శ్రీ శార్వరి నామ సం. జ్యేష్ఠ బహుళ అమావాస్య
1975 జూలై 9 బుధవారం
బహుళ అమావాస్య వ. 9—40
పునర్వసు తా. 3.08 వర్జ్యం సా. 4.01 ల 5—30 కు.

ఆషాఢ మాసం
1975 జూలై 10 గురువారం
శుద్ధ పాడ్యమి ఉ. 7.01, ఏష్య విదియ తె. 4.06, పుష్యమి రా. 1—04, వర్జ్యం వ. 10—27 ల 11—55 కు.

ఆంధ్రపత్రిక

ఒరులే యని యొసరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము.)

శ్రీ శార్వరి నామ సం. జ్యేష్ఠ బహుళ అమావాస్య
బుధవారం

ఆకాశంలో సయోధ్య

—:o:—

ఈ నెల పదిహేనవతేదీనాడు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, సోవియట్ యూనియన్ అంతరిక్షంలో ఒక సంయుక్త సాంకేతిక ప్రయోగం చెయ్యబోతున్నాయి. ముందు సోవియట్ యూనియన్ "సోయుజ్" అంతరిక్ష నౌకని ఆకాశంలోకి పంపుతుంది; కొన్ని గంటల తరువాత అమెరికా సంయుక్త రాష్ట్రాలనుంచి "అపోల్లో" నౌక ఒకటి బయలుదేరి రష్యా నౌకని అనుసరిస్తుంది. రెండు రోజుల పాటు ఇవి రెండూ భూమిని చుడుతూ ఉంటాయి. క్రమంగా "అపోల్లో" నౌక సరయిన స్థానంలోకి వచ్చి జూలై పదిహేడవ తేదీనాడు రష్యా నౌకతో సంయోగం పొందుతుంది. ఇది పశ్చిమ జర్మనీ మీద సుమారు 224 కిలోమీటరుల ఎత్తున జరుగుతుంది. రెండు అంతరిక్షనావలూ కలిసిన అనంతరం వాటి మధ్య ఒక "సొరంగం" తెరిచి అమెరికా అంతరిక్ష నావికుల నాయకుడు బ్రిగేడియర్ జనరల్ థామస్ స్టాఫోర్డ్ రష్యా అంతరిక్ష నావికుల నాయకుడు కర్నెల్ ఎలెక్సీ లియోనోవ్‌తో కరవాలనం చేస్తారు. వీరిద్దరూ పాతస్నేహితులు. రెండేళ్ళుగా ఈ ప్రయోగంకోసం ట్రేయినింగు పొందుతూ వచ్చారు. జనరల్ స్టాఫోర్డ్ ఇంతదాకా మూడుసారులు అంతరిక్ష ప్రయాణాలు చేశారు; ఒకసారి చంద్రగోళాన్ని కూడా చుట్టివచ్చారు. ఆయనకి రష్యా భాష కూడా వచ్చు. కర్నెల్ లియోనోవ్ పదిసంవత్సరాల కింద ఆకాశంలో మొదటిసారిగా నడిచిన కీర్తి సంపాదించుకున్న వ్యక్తి. ఇద్దరు అంతరిక్ష నావికులూ తమ దేశాలమధ్య శాంతి కుదరటం మంచిదని గట్టిగా నమ్మేవారే, ఇద్దరూ తాము పాలుగొంటున్న ప్రయోగం ఇప్పటి "డిటెంటె" లేక సయోధ్యకి తోడ్పడే పరిస్థితికి మంచి చేకూర్చగలదని నమ్మేవారే. అయితే, వారి ప్రయత్నాలు భూగోళంమీదకాక దానికి రెండు వందల కిలోమీటరులపయిన జరుగుతాయి. అందుకనే ఎండరో చమత్కారంగా ఇది చాలా ఎత్తయిన డిటెంటె కార్యక్రమం, అంటున్నారు. ప్రచ్ఛన్న యుద్ధం చరిత్రని పరిశీలించినవారికి రష్యా తన విధానాన్ని క్రమంగా మార్చుకుంటూ వచ్చిన దనిపిస్తుంది. రష్యా ధోరణి ఈవిధంగా ఉండగా యూరోపులోని ముఖ్యమయిన కమ్యూనిస్టు పార్టీలు కొంచెం ఎక్కువ జాతీయ చైతన్యాన్నీ, కొంచెం తక్కువ విప్లవ చైతన్యాన్నీ చూపించటం మొదలు పెడుతున్నాయి. చైనా, రష్యాల మధ్య తీవ్రమయిన విభేదాలు ఏర్పడ్డాయి. సాంఘిక దేశాలతో అన్ని కమ్యూనిస్టు దేశాలవారూ సంధి కుదుర్చుకుంటున్నారు. అమెరికా ఒకవయిపు రష్యాతో, మరొక వయిపు చైనాతో స్నేహం పెంచుకుంటోంది. ఈ పరిణామాలన్నిటికీ వచ్చేవారం జరుగబోయే ప్రయోగం ఒక చక్కటి చిహ్నం అనవచ్చు.

పరిశ్రమల న్యాయమైన అవసరాలను ప్రభుత్వం ఉపేక్షించదు: ప్రధాని హామీ

న్యూఢిల్లీ, జూలై 8: ప్రాధాన్య రంగాలలో ఉత్పత్తికి నిజంగా కావలసిన అవసరాలను తీర్చడం జరుగుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇక్కడ వ్యాపార, పరిశ్రమల ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ తెల్పారు,

అయితే వెనకటి రోజులలో మాదిరిగా సులభంగా వరవతి నివ్వడం జరగదని, ద్రవ్య ఋణ ధోరణులు ఇంకా వున్నందున ఇది సాధ్యంకాదని ఆమె చెప్పారు.

కార్మికుల న్యాయమైన కోర్కెలను వెంటనే తీర్చాలని, లాకౌట్లు, రేస్‌ల, రిట్రెంచ్‌మెంట్లు వుండరాదని, కార్మికులు ముఖ్యంగా ఉత్పత్తి కార్యక్రమాలలో పాల్గొనే పీలు కలిగించాలని ఆమె పారిశ్రామికవేత్తలను కోరారు.

ఈ ప్రతినిధివర్గంతో ప్రధాని సుమారు తొంబై నిముషాలసేపు మాట్లాడారు. వారిలో భారత వాణిజ్య, పారిశ్రామికమండలులు సమాఖ్య, అసోసియేటెడ్ వాణిజ్య, పారిశ్రామికమండలులు, అఖిలభారత ఉత్పత్తి దారులసంస్థ ప్రతినిధులు ఉన్నారు.

ప్రభుత్వం పరిశ్రమలకున్న నిజమైన సమస్యలను తీర్చడానికి కృషిచేస్తుందని, కాని అభివృద్ధికి ఆటంకం కలిగించే పద్ధతులకు పూనుకునేవారిపట్ల కఠినంగా వ్యవహరిస్తుందని ప్రధాని హెచ్చరించారు.

పరిశ్రమలలో నెలకొల్పబడిన ఉత్పత్తి శక్తిని పూర్తిగా ఉపయోగించుకోవడం అవసరమని, ఉత్పత్తిని, అభివృద్ధిని తొందరగా పెంచే మార్గం అదేనని ఆమె తెల్పారు.

విద్యుత్, ఉక్కు, తదితర లోపాలు ఇదివరకలో కన్నా బాగా సవ్యమయ్యే అవుతున్నాయని, విద్యుదుత్పత్తిని మరింత పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, పారిశ్రామిక పెట్టుబడులకు తగినంతగా దిగుమతి చేసుకోవడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయని, వర్షాలు బాగా పడేట్లు వున్నాయని, అందువల్ల వ్యవసాయ ముడిసరుకులు పుష్కలంగా లభించగలవని ప్రధాని తెలియజేశారు.

అత్యవసర పరిస్థితి కలిగించిన అవకాశాన్ని సద్వినియోగపరచుకుని బడ్జెట్‌ని సదిలించుకుని చకచకా ముందుకు సాగిపోవాలని, పనులను తొందరగా, బాగా చేయాలని చెప్పారు.

కార్మికులు, యాజమాన్య వర్గాలు కలిసి పనిచేసి ఎక్కువ ఉత్పత్తిని సాధించే పారిశ్రామిక వాతావరణం సృష్టించడం తక్షణ కర్తవ్యమని ఆమె తెల్పారు.

ఉత్పత్తిని పెంచడంతోపాటు ఉత్పత్తి దారులు సరుకు నాణ్యత బాగుండేట్లు చూడాలని, అనేకమంది వ్యాపారులుండే రిస్థితిని తుదముట్టించి వంపిణీని మెరుగుపరచడానికి సాయపడాలని, సరుకులు సరసమైన ధరలకు నవ్యంగా వంపిణీ అయ్యేట్లు చూడడం జాతీయ ధర్మమని ఆమె తెలియజేశారు.

ఈ విషయంలో ఉత్పత్తిదారులకు విస్తారమైన బాధ్యత వున్నదని, కొన్ని పరిశ్రమలలో కార్మికులకు చౌకధరల దుకాణాలను నెరపారని, ఇతర పరిశ్రమలుకూడా ఇటువంటి చర్యలను తీసుకోవాలని, పారిశ్రామికవేత్తల సంస్థలు ఇటువంటి సౌకర్యాల విస్తరణకు ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని ప్రధాని కోరారు.

దిగుమతి విధానం సరళం చేయబడిందని, ఇంజనీరింగు ఎగుమతులకు ఒక సమగ్ర పథకం ఆమోదింపబడిందని పరిపాలనా సంబంధమైన అవరోధాలు తొలగింపబడుతున్నాయని, ఈ చర్యలన్నీ ఉత్పత్తిని, నిర్వహణను పెంచడానికి సాయపడతాయని, వస్తువుల దుర్వినియోగం, అమ్మకం జరగకుండా పారిశ్రామికవేత్తలు చూడాలని, నమ్మకం, ఎక్సైజు సుంకాలు పూర్తిగా చెల్లించబడేటు కూడా వారు చూడాలని ఆమె విజ్ఞప్తిచేశారు.

పొదుపు పెట్టుబడులను పెంచడానికిది సమయమని, అంటే అనవసరమైన ఖర్చు నంతటినీ తగ్గించుకోవాలని, అందుకు ప్రైవేటురంగం కృషి చేయాలని ఆమె సూచించారు.

సమాజంలోని అన్నివర్గాలలో క్రమశిక్షణారాహిత్యం విస్తారంగావున్నదని, ఉదాహరణకు విద్యార్థులు తమకు రక్షణ ఉన్నట్లు భావించి టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేయడం, అలారం గొలుసులాగడం, రౌడీ పనులుచేయడం చేస్తూవుంటారని ఆమె చెప్పారు.

దేశశాంతికై యజ్ఞం

తిరుపతి, జూలై 8: దేశంలో శాంతి నెలకొనడానికి భగవంతుని ప్రార్థిస్తూ ఇక్కడ ఒక యజ్ఞం చేశారు.

కంచి కామకోటి పీఠం శంకరాచార్యులు, శ్రీమాన్ త్రిదండి నారాయణ రామానుజ జీర్, ఉడిపి స్వాములు ఆధ్వర్యంలో ఈ యజ్ఞం నిర్వహింపబడింది.

అందు యజ్ఞకుండాలలోని హవిస్సును పూజకోసం హైదరాబాదుకు తీసుకు వెళ్లారు.

చిత్ర విచిత్రం

సంగీత సారథికి సన్మానం

వంగ దేశంలో విశిష్టత నార్జించిన తెలుగు వాడగు రమేష్‌నాయుడు జి. వి. ఎస్. రాజు గారి పిలుపు మీద మదరాసుకు రావడం, "అమ్మమాట" చిత్రానికి హిట్ పాటలను సమకూర్చి, ఆంధ్రసినిమా ప్రేక్షకుల అభిమాన ధనాన్ని సంపాదించడం జనమెరిగిన నిజము.

తరువాత శ్రీధర్‌కంబైన్స్ వారి "జీవితం" చిత్రానికి, ప్రతాప్ ఆర్ట్‌ప్రొడక్షన్స్ వారి "తాత—మనవడు, "సంసారం—సాగరం", "చదువు—సంసారం" చిత్రాలకు తన మేధస్సునువెచ్చించనిజాన్నివేరా కాదనలేరు.

"మీనా" చిత్రంలోని "శ్రీరామకోటి" పాట ఎప్పటికీ మరువలేము. అలాగే "దేవుడు చేసిన మనసులు" చిత్రంలోని పాటలు, "చందన"లోని పాటలు రమేష్ ప్రతిభా సంపత్తికి నిదర్శనాలు.

"దేవదాసు" చిత్రానికి రమేష్‌నాయుడు తీసుకున్న శ్రద్ధ, శ్రమలను విస్మరించడం దుస్సాధ్యము. ఇప్పుడు రమేష్ నాయుడు 'పుణ్యంకొద్దిపురుషుడు', 'కవిత', 'దేవుడున్నాడు జాగ్రత్త' అమానుష్ చిత్రాలకు సంగీత సారథిగా వ్యవహరిస్తున్నారు.

మ్యూజికల్ సెన్స్ వున్న నాయుడు గారికి మ్యూజికల్ సైన్స్ బాగా వచ్చు.

వర్తవున్న యీ సాంకేతిక నిపుణుడు త్వరలో నెల్లూరుమండలంలోని గూడూరు పట్టణమందు సన్మానం అందుకోబోతున్నాడు. విద్యత్తువున్న ఒక వ్యక్తిని సన్మానిస్తున్న శ్రీ కాళిదాసకళానికేతన్ కార్యవర్గ సభ్యులను అభినందించాలి.

-శ్రీనివాస్.

ప్రకటన

అసెస్‌మెంటు నెం. 26106. ఓల్డు వార్డు నెం. 23, న్యూవార్డు నెం. 32, బ్లాకు నెం. 6, టి.ఎస్. నెం. 95 మరియు 97 లోగల, శ్రీదాసరి రామచంద్రరావు S/O గోపాలకృష్ణ మరియు వారి భార్య శ్రీమతి నరోజినలకు చెందిన పెంకుటిల్లుంటిని నాక్లయింటు డా. వై. గోవిందరాజులకు సేల్ అగ్రిమెంటు ప్రకారము విక్రయించబడినది. నా క్లయింటు ఆస్తిని గురించిన రిజిస్టర్డు దస్తావేజును జూలై 1975 ఆఖరులోగా పొందదలచి యున్నారు. గనవివరికైనా ఆక్షేపణలు క్లెయిములు వున్నయెడల ఈ క్రింది అడ్రసువారికి తెలియ పర్చుకోవచ్చును.

పి. రామదాస్, అడ్వొకేట్,
6వ లైను, బ్రాడీపేట, గుంటూరు.

మొయ్యేరు గ్రామ పంచాయతీ
టెండరు నోటీసు

తణుకు తాలూకా మొయ్యేరు గ్రామ పంచాయతీ పరియారో చేయబడు రోడ్డు పనులకు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గారికి గాని వారి అధికారము పొందిన మరియొకరికి గాని 11—7—75 తేదీ సా.3గంటలలోగా సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం 4—30గంటలకు టెండరుదారుల సమక్షమున తెరువబడును. వివరములకు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పని వివరము	ఎస్టిమేటు	ధరావతు
4 రబ్బీషురోడ్లు....	రు.6200	రు.310

గొడితి వెంకటనారాయణ
సర్పంచ్,
మొయ్యేరు, 3—7—75

మరణము
శ్రీయుతులు పిన్నమనేని సూర్యప్రకాశరావుగారు

తేది 3—7—75 గురువారము నాడు మమ్ములను దుఃఖసాగరములో ముంచి పరలోకగతులైనారు. పెద్దకర్మ ది. 12—7—75 శనివారంనాడు బెల్లంపల్లిలో వారి స్వగృహమునందు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

కుటుంబము,
పిన్నమనేని సత్యనారాయణ (ఉషా ఫిలిమ్స్)
డా. పినమ్మనేని వీరభద్రరావు
పిన్నమనేని రామచంద్రరావు } సోదరులు.
డా. పిన్నమనేని సోమశేఖరరావు — కుమారుడు.

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు హైకోర్టు ఆఫ్
జుడికేచర్ నందు
ఒరిజినల్ జూరిస్ డిక్షన్
1956 కంపెనీల చట్టము విషయములోను
మరియు
ది హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్,
ననత్ నగర్, హైదరాబాద్ విషయములోను
కంపెనీ పెటిషన్ నెం. 4/1975

పెటిషన్ నోటీసు

1974 డిసెంబరు 17 వ తేదీన, ది హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్, ననత్‌నగర్, హైదరాబాద్—18 వారు 1956 కంపెనీల చట్టములోని 17 వ సెక్షన్ క్రింద, మెమోరాండం అప్ అసోసియేషన్ యొక్క సవరణను భాయ పర్చుటకై ఒక పెటిషన్ దాఖలు పర్చియున్నారు. సదరు పెటిషన్ యిప్పుడు 1975 ఆగస్టు 8 వ తేదీనాడు కంపెనీ జడ్జియెదుట విచారణకై వాయిదా వేయబడియున్నది. సదరు పెటిషన్‌నకు తమ మద్దతు లేక ప్రతికూలము తెలుపదలచిన యే వ్యక్తులైనా, అట్టి తమ కోరిక విషయమై, పిటిషనరు అడ్వకేటునకు ఒక నోటీసును తాను లేక తన అడ్వకేటు సంతకంతో పై పిటిషన్ విచారణకు నిర్ణయింపబడిన తేదీకి ముందుగా రెండు దినములకు మించకుండా అందజేయగోరడమైనది. పిటిషన్‌కు ప్రతికూలముగా యెదిరింపగోరునట్లయిన యెడల, అట్టి యెదిరింపునకు గల కారణములనీ లేక తన అఫిడవిట్ యొక్క కాపీని అట్టి నోటీసునకు జతపర్చి పంపవలెను. ఎవరికైనా యీ పిటిషన్ కాపీ కావలసియున్నయెడల, అందుకు నిర్ణయింపబడిన ఖరీదు చెల్లించిన యెడల, అట్టివారికి పిటిషన్ కాపీ యీ క్రింది సంతకముదారుచే యివ్వబడును.

(సం) ఎస్. దశరథరామరెడ్డి,
పిటిషనరు అడ్వకేటు.

తేది: 28.6.75.
అడ్రసు: ఎస్. దశరథరామరెడ్డి,
అడ్వకేటు,
3—6—776, హిమయత్‌నగర్, హైద్రాబాద్—29.

ఎండోమెంట్స్ కమిషనర్‌వారి కార్యాలయం
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.
Notice in C. No. C 5/4833 / 74 dt. 12—6—75
1966 ఏ. పి. సి. అండ్ హెచ్. ఆర్. ఐ. అండ్ ఇ. చట్టము 17 సెక్షన్ 74 (i) నిబంధనక్రింద నోటీసు.

విశాఖపట్నం జిల్లా మరియు తాలూకా, విజయనగరం గ్రామం (వెల్లిమర్ల (గ్రామం) మాన్‌సాస్ ట్రస్టు యొక్క సెక్రటరీ, ఈ క్రింది అనుబంధములోని షెడ్యూలు భూములను యి.180—14 సెంట్లను విక్రయించుటకై దరకాస్తు చేసి యున్నారు గాన ఈ విషయంలో ఆసక్తి గల వ్యక్తులు తమకు గల ఆక్షేపణలను లేదా యివ్వగల సలహాలను లిఖిత పూర్వకంగా ఈ ఆఫీసుకు 31—7—75 తేదీన అ లోపుగా అందునట్లు దాఖలు చేయవచ్చునని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

ఈ వ్యవహారమును గూర్చి హైదరాబాద్, నాంపల్లిలో గల తన కార్యాలయంలో కమిషనరుగారు 31—7—75 మ. 2 గంటలకు విచారణ జరుపుదురు. ఈ విచారణకు హాజరు కాకున్నచో పరోక్షంలో విచారించి నిర్ణయము గైకొనబడును.

షెడ్యూలు

(ఎ) ఉద్దేశించిన వ్యవహారము యొక్క తరహా: యి. 180—40 సెంట్ల విస్తీర్ణము గల భూమిని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ ప్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ప్రైవేటు) లిమిటెడ్, హైదరాబాద్‌కు రు. 1,63,614 లకు వేలము ద్వారా కాకుండా విక్రయించుటను గురించి.

(బి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు సంబంధించిన సరియైన వివరములు అనగా సర్వే నెంబరు, విస్తీర్ణము మరియు మునిసిపల్ సరిహద్దులలోనున్నయెడల వార్డు నెంబరు, యింటి నెంబరు వగైరాలు.

సర్వే నెం.	విస్తీర్ణము		సరిహద్దులు
	యి.సెం.		
325/1	14.00	మెరక	తూర్పు: ఆర్. ఎస్. నెం. 323, 324, 308 ఆర్ వెల్లిమర్ల మరియు సరిపల్ల (గ్రామం) సరిహద్దు.
325/2	16.07	"	దక్షిణం: హాజీ సహల్ పేట (గ్రామం సరిహద్దు)
325/3	1.50	"	ఉత్తరం: ఆర్. ఎస్. నెం. 320 ఆర్
326	96.43	"	ఖండం నెం. 10
327	52.14	"	ఖండం నెం. 14 ఆర్ వెల్లిమర్ల హాజీసహల్ పేట (గ్రామం) సరిహద్దు

(సి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులపై లాండు రివెన్యూ,సెస్సు, స్టిట్ రెంటు గ్రౌండ్ ప్రాపర్టీ టాక్సు వగైరాల వలన మదింపు చేసిన రివెన్యూ రు. 550—96. 208—86.

(డి) ఈ ఆస్తులకు గల లావాదేవీలు వగైరా ఏమీ లేవు.

(ఇ) ఈ వ్యవహారము తనఖాకు సంబంధించినదైతే ఎంతమొత్తమునకు తనఖాకుపెట్టదలచినది— కాదు

(ఎఫ్) ఈ వ్యవహారము అప్పులకు లేక అమ్మకమునకు సంబంధించినదైతే అశించు ధర రు. 1,63,614.

(కమీషనరు వారి పుత్రరువో)
ఏ. వి. సూర్యారావు,
పి. ఏ. టు కమీషనరు.

వనమహోత్సవాల విశిష్టత: మంత్రి అన్సారీ ప్రసంగం

హైదరాబాదు, జూలై 8: 'మనుషుల మనుగడకు, భావితరం ఆరోగ్య సౌభాగ్యానికి చెట్ల నాటడం అత్యవసరం' అని అడవీ శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం ఆలీ అన్సారీ ఇక్కడ చంద్రాయణ గుట్టసూరి డివిజన్ రీసెర్చి డెవెలప్‌మెంటు లాబొరేటరీలో 26 వ వనమహోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఈ రోజు ఉదయం వర్షపుజల్లులతో ఈ కార్యక్రమం ఆరంభమైంది.

'చెట్ల అవసరాన్ని ప్రతిమనిషీ గుర్తించాలని వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం తలపెట్టింది. ఒక చెట్టును సమూలంగా నరికేయడం సులభం కాదు. నూరేళ్ళ చెట్టు ను నాటడంలోని ప్రాముఖ్యాన్ని అంతా గుర్తించినవారే ఈ ఉత్సవం లక్ష్యం నెరవేరుతుంది. గాలి, వెలుతురు మనిషికి ఎంత అవసరమో చెట్లు కూడా అంతే అవసరం. భూమిమీద చెట్లు లేకపోతే చంద్రగ్రహంలా తయారవుతుంది. చంద్రగ్రహంమీదకు ప్రాణవాయువు లీసుకు వెళ్లే పరిస్థితి భూమిమీదకూడా ఏర్పడుతుంది' అని ఆయన చెట్ల నాటడంలోని ఆవశ్యకతని, వనమహోత్సవాల ప్రాముఖ్యతని వివరించారు.

అడవుల చీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి. ఎస్. లవు మాట్లాడుతూ ఉత్తమ స్థాయిలో వృక్షాలను నెంచినవారికి ఈ సంవత్సరం ప్రభుత్వం 'వల్లభ్ పటేల్ షీల్డ్' బహుమతిని ఏర్పాటు చేసిందని ప్రకటించారు. ఈ బహుమతిని గెల్చుకోవడానికి ప్రతి పౌరుడు, ప్రతి సంస్థ ప్రయత్నించాలని ప్రోత్సహించారు.

ఈ వనమహోత్సవ సందర్భంగా ఒంట నగరాల్లో 20 వేల వరకు మొక్కలునాటే కార్యక్రమం వుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థలకు విద్యాలయాలకు రకరకాల మొక్కలు ఉచితంగా సరఫరా చేస్తున్నట్టు, ఆసక్తివున్న ప్రయివేటు సంస్థలకు కొద్ది చార్జీలో మొక్కలు సరఫరా చేస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

సిటీ కమిషనర్ శ్రీ వి. ఎస్. నారాయణ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెట్లు నెలకొల్పడానికి సరిపోతగిన ఖాళీ స్థలాలను ఎలుపుతున్నకాలంలో భూమిమీద స్థలాలను సరిపోతెయ్యడం విడ్డూరమే అన్నారు. చెట్లు లేకపోతే మానవ మనుగడే లేదు. ప్రకృతిలోంతా చెట్లతోనే నిండివుంది. చెట్లను పూజించే ఆచారం తరతరాలనుంచి వస్తున్నది. ఈ ఆచారాన్ని అంతా పాటించినప్పుడు వనమహోత్సవం ముఖ్యోద్దేశం నెరవేరుతుంది' అన్నారు.

26 వ వనమహోత్సవ సందర్భంగా డిపెన్సులాబొరేటరీ భవనం ఆవరణలో మంత్రి శ్రీ అన్సారీ ఒక మొక్కను నాటడంతో మహోత్సవ కార్యక్రమం పూర్తయింది. అసిస్టెంటు కన్సర్వేటరు శ్రీ టి. వి. సుబ్బారావు వందనసమర్పణ చేశారు.

విజయవాడలో "స్వర్గం-నరకం" చిత్రం షూటింగ్

విజయవాడ, జూలై 7: శ్రీ లక్ష్మీ నరసింహ ప్రొడక్షన్స్‌వారు కొత్త నటీనటులతో నిర్మిస్తున్న "స్వర్గం—నరకం" చిత్రం షూటింగ్ మొన్న ఇక్కడ ప్రారంభమయింది. ఈ సందర్భంగా మొన్న సాయంత్రం స్థానిక మనోరమ హోటల్‌లో జరిగిన సమావేశంలో చిత్ర దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు, ఈ చిత్రంలో పాల్గొంటున్న నటీనటులను సాంకేతిక నిపుణులను పరిచయం చేశారు.

శ్రీ నారాయణరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంతా కొత్త నటీనటులతో ఈ చిత్రాన్ని, తక్కువ ఖర్చుతో ప్రయోగాత్మకంగా నిర్మించడానికి కృషి జరుగుతోందని చెప్పారు. కథాబలంవున్న చిత్రాలను కూడా ప్రజలు ఆదరిస్తారన్న ఆశాభావంతో అంతా కొత్తవారితో ఈ చిత్రనిర్మాణానికి సాహసించడం జరిగిందని ఆయన తెలుపుతూ, ఈ ప్రయత్నంలో ముందుకు వచ్చిన చిత్ర నిర్మాతలను, పంపిణీ దారులను అభినందించారు. సుమారు 50 మంది కొత్తవారిని ఈ చిత్రంలోకి తీసుకొనడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ సమావేశానికి హాజరైన కొత్త నటీనటులు ఈశ్వరరావు, మోహనరావు, జయలక్ష్మి, అన్నపూర్ణ, ఉమ, సోగోపాలరావు, రమారావు వారిలను ఆయన పరిచయం చేశారు. ఈ చిత్రకథను, ఇతివృత్తాన్ని కూడా శ్రీ దాసరి వివరించారు.

చిత్ర నిర్మాతలు సూర్యాశ్రయ్య, తారకం, కెమెరామన్ కన్నప్ప ప్రభృతులు కూడా ఈ సభకు హాజరయ్యారు. ప్రారంభంలో శ్రీ సీతారామారావు స్వాగతం చెప్పారు.

కరెంటుకోత-చదువులు

ఆర్యా, కరెంటు కోతఫలితంగా ఏప్రిల్‌లో జరిగిన ఇంటరు పరీక్షలకు విద్యార్థులు బాగా చదువుకొనలేక పోయారు. మోడరేషన్ అవసరమని అధికారులకి మనవి చేసుకుంటున్నాను.

పి. వి. నాగేశ్వరరావు, కేర్ పి. ఆప్పారావు, గుడివాడ, కృ.జి.

శ్రీలంక ఆకాశవాణి

ఆర్యా, పాటవినేవారే లేకుంటే పాట పాడేవారి అవసరమెం ఉండదు. అలాగే మన ఆకాశవాణి స్థితి ఉంది. పాటవిని ఒకపలు సంతోషిస్తే మూడుపళ్లు తలనొప్పి.

శ్రీలంక ప్రత్యేకతవేరు అచ్చటి ప్రజలు వేరు, అప్టుడేట్ ఎనుమ్యులు అనౌన్సర్ ప్రత్యేకత పాటల ఆటల కథల,హిందీ, ఉర్దూ ఇంగ్లీషు, తెలుగు, అరవం శ్రీలంక పంజాబి, మరాటీ, మున్నగు భాషలలో ప్రసారాలు ప్రత్యేకత. పాట తరువాతపాట మమ్మునెంతో ఆకర్షిస్తుంది. ముఖ్యంగా బిబాకా శ్రీలంకలాగ మన ఆకాశవాణి కార్యక్రమాలు ప్రసారించుట యీ జన్మలో భారత జనులు నోచుకోలేరు, నోచుకోరు.

యం. నర్సింగ్‌రావు, (ఆర్‌టిస్ట్), 16—5—361, ఫర్హత్ నగర్, డబీర్‌పురా—హైదరాబాద్—50024.

గద్వాలలో పుస్తకాల కొరత

అయ్యా! స్కూళ్ళు తెరవినారు. మా గద్వాలలో 10వ తరగతి పుస్తకాలు ఇంతవరకు చిక్కడంలేదు. స్కూళ్ళలో సంతుర్లేమో శరవేగంతో పాఠాలు చెప్పక పోలా హైరాం పర్కులతో విద్యార్థులను బాధపెట్టుతున్నారు. విద్యార్థులకు కొందామన్నా అంగళ్ళలో పుస్తకాల కరవు వచ్చింది. ప్రభుత్వం పుస్తకాలను స్కూళ్ళద్వారా విక్రయిస్తే పుస్తకాలు చిక్కేవరకు పాఠాలు ఆపడమా చేయక పోతే ఈ సారి పరీక్షలు కూడా యధ్వతధ్వం కావడం గ్యారంటీ అని మనవి చేస్తున్నాము. మేమే కొంటాము, చదువుకుంటామన్నా పుస్తకాలు సరఫరా చేయక పోతే ప్రభుత్వం ఇంక నిరవధ్యరాష్ట్రాలను ఏమి నిర్మూలనము చేస్తుందని ?

జి. సి. కె. ఆంగీరస, రాజవీధి, గద్వాల.

బాపురం మంచినీటి పథకం

ఆర్యా! ఆరువేల జనాభా గల్గిన గ్రామమయిన జోహారాపురం గ్రామమున ఇంతవరకు త్రాగే నీరులేక తల్లడిల్లుచున్నారు. ఇప్పుడు 10 కి. మీ. మంచినీటికి బండ్లతోనూ మోసుకొనిపోవుచున్నారు. ఇంక హరిజనుల, కూలీవారు బీద ప్రజలు, మధ్యతరగతి వారు, హైస్కూలు ఉపాధ్యాయులు వీరి అవస్థలు కడు దయనీయమైనది. బాధ కరమయినది. బాపురం మంచినీటి పథకంను ప్రభుత్వము సత్వర అమలుకై వెంటనే నిధులను విడుదలచేసి నిత్యము నారిపుండ్ల బాధలను అనుభవించు ఈప్రాంతపు ప్రజలను కాపాడుట ప్రభుత్వ ప్రథమ కర్తవ్యము. ఇది ఈ ప్రాంతమునకంతటికి ఉపయోగమైనది. ఏ చర్య గూడ పని చేయరాదు. బాపురం మంచినీటి పథకం వెంటనే అమలు కావాలి. చిరకాల సమస్య అయిన దీనిని పరిష్కరించవలెను.

యస్. సేతురావు బి. ఏ. బి. ఇడి. ఆలూరు తా. కర్నూలు, పడమర.

బస్‌ప్రయాణీకుల యిక్కట్లు

అర్యా! కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కవుతరము గ్రామ జనాభా యెనిమిది నేలు. గ్రామము మైలు పొడవున రోడ్డు, కిరువైపల విస్తరించి యున్నది. ఆంధ్రబ్యాంకు సమీపమున యున్న బస్‌స్టాపు గ్రామమునకు మంచి సెంటరులో నున్నది. ఇప్పటికి ఎక్కువ మంది ప్రయాణికులు బస్సుల నెక్కి యితర ప్రాంతములకు వెళ్ళుచుందురు. పై బస్ స్టాపునందు బందరు, ఏలూరు, నూజివీడు, కైకలూరు డిపోలకు చెందిన బస్సులు ఆగుచు ప్రయాణికుల కెంతయో సౌకర్యమును కలిగించుచుండగ, తిరువూరు,తాడేపల్లిగూడెములకు చెందిన డిపోల నుండి ఎక్కు బస్సులు పై స్టాప నందు ఆగకయే మచిలీపట్టణమునకు పోవుచున్నవి. పై రెండు డిపోల అధికారులకు చాల సార్లు తమ డిపోలకు చెందిన బస్సులను ఆంధ్రబ్యాంకు సెంటరు ఎద్ద ఆపవలసిందిగా ప్రార్థించియున్నాము. కాని వారెందువల్లనో మా కోర్కెను పెడచెవిని పెట్టినారు. అందువల్ల ప్రయాణికులెంతయో స్థిరచెందుచున్నారు. బస్సెబ్బంది చేయెత్తి నిలబడిన ప్రయాణికులను తమ బస్సులలో కాపీలున్నవూ యెక్కించుకొనకయే చూస్తూ బస్సులను అవకయే వెళ్లిపోవుచున్నారు. అటుల వారికి ఆదాయము రావలెన్నా సాధ్యమైనంత వరకు యెక్కువ మంది ప్రయాణికులను బస్సులలో యెక్కించుకొన వలసియున్నది. వెంటనే తిరువూరు తాడేపల్లి డిపోలకు చెందిన బస్సులను ఆంధ్ర బ్యాంకు సెంటరు ఎద్ద ఆగునట్లు అధికారులు తగు మేరకు తమ సిబ్బందికి ఆదేశములు నివ్వగోరుచున్నాను.

కానూరి వెంకట సుబ్బారావు, కవుతరము, గుడివాడ తాలూకా, కృష్ణా జిల్లా.

నగరములో బస్సు ప్రయాణములలో స్త్రీల ఇక్కట్లు

అర్యా! రాజధాని నగరములో ఆర్. టి. సి. బస్సులలో ప్రయాణము చేయు స్త్రీలు అనేక ఇక్కట్లకు గురి అవుతున్నారని తెలియ జేయడానికి ఈ లేఖను వ్రాస్తున్నాను.

ఆర్. టి. సి. బస్సులలో మొదటి ప్రవేశ ద్వారము మొదటి ఆరు సీట్లు స్త్రీలకు మాత్రమె నిర్దేశింపబడినది. కాని అనేక మంది పురుషులు స్త్రీల ప్రవేశ ద్వారము వద్

వినియోగదార్ల ప్రయోజనాల రక్షణకు కొత్తచట్టం : కేంద్ర మంత్రి పయి సూచన

న్యూఢిల్లీ, జూలై 8 : వినియోగదారుల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం కొత్త చట్టం రీసుకురావాలని యత్నిస్తోంది. కేంద్ర పౌరసరఫరాల మంత్రి శ్రీ టి. ఎ. పయి ఈ సంగతి తెలియజేశారు.

పరిశ్రమలు సరిగా ప్రవర్తించేట్లు చూడటానికి మోనాపలీ సంఘం తగినంత జాగ్రత్త వహించడం లేదని తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

నిత్యావసరాల సంపిణీకి సంబంధించిన వివిధ సంస్థలు సమన్వయంగా కృషి చేసి వినియోగదారుని ప్రయోజనాలు కాపాడ ఏలసి వుందని ఆయన సూచించారు.

ధరలపై అత్యవసర పరిస్థితి ప్రభావాన్ని కలిగించేందుకు గట్టి ప్రజాభిప్రాయంతో కూడిన క్రమశిక్షణ అవసరమని ఆయన అన్నారు.

ధరలను సి రీకరించడంలోను, వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచేట్లు చూడటం లోను సమాజంలో ప్రతిపర్గం వారు తగు పాత్ర వహించాల్సి ఉంటుందని మంత్రి తెలియజేశారు.

వ్యాయమైన లాభాన్ని వర్తకులు సంపాదించాల్సిందే. అయితే వినియోగదారులను పీల్చిపిప్పి చేయరాదు. అలాగే వినియోగదారులు తన అవసరాలకు మించి కొనరాదు. ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు రెండింటిలోను పంపిణీ భర్చులపై అదుపు అవసరం అన్నారాయన.

వరదరాజస్వామి ప్రాజెక్టు పనికి 15 న పారంభోత్సవం

ఆత్మకూరు, జూలై 8: శ్రీ వరదరాజస్వామి ప్రాజెక్టు పనికి, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 15 వ తేదీ ఉదయం ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సందర్భంగా జరిగే బహిరంగసభకు మధ్యతరహా నీటిపారుదలశాఖమంత్రి శ్రీ వాసి రెడ్డి కృష్ణమూర్తినాయుడు అధ్యక్షత వహిస్తారు.

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రాజెక్టు కమిటీ సభ్యులు మరి ఇతర ముఖ్యమైన రైతులతో శాసనసభ్యులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, ఇక్కిరి పోరెట్టు డిపార్టుమెంటు వారి ట్రావెలర్స్ బంగళాలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ప్రారంభోత్సవానికి సంబంధించినవిస్తృతమైన ఏర్పాట్ల గురించి ఈ సమావేశంలో చర్చించారు.

శక్తి ఉత్పాదన సదస్సుపై భారత్-జర్మనీ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 8: శక్తి ఉత్పాదనపై జరుగబోయే ప్రపంచ సదస్సులో అనుసరించదగు సమష్టి నిధానాన్ని రూపొందించడానికి గాను పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి శ్రీ హాన్స్ జర్గెన్ వ్యాస్కీ, భారత ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ చర్చలు జరిపారు.

జర్మన్ ప్రతినిధివర్గం నిన్న భారత్ అధికారులను కలుసుకుని చర్చలు జరిపింది.

మవులాలీలోని కుష్ఠురోగుల గృహంనివాసులను 7 వ తేదీన గవర్నర్ శ్రీ ఎస్. ఓబులరెడ్డి పరామర్శించారు. కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ లూథర్‌కూడ చిత్రంలో వున్నారు.

మవులాలీ కుష్ఠు గృహం గవర్నరు సందర్శన

హైదరాగాబాదు, జులై 8: నగర పాలక సంఘం నిర్వహిస్తున్న మవులాలీలోని కుష్ఠు రోగుల గృహాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఎస్. వోబులరెడ్డి నిన్న సందర్శించారు. కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ నరేంద్ర లూథర్, మాజీ మేయరు శ్రీమతి కుసుమదేవి, శాసనమండలి సభ్యురాలు శ్రీమతి రోడామిస్త్రీ గవర్నరువెంట ఉన్నారు.

ఆ గృహంలోవున్న అవుట్—పేషంటు వార్డు, చికిత్సా విభాగం, సాటశాల, కుట్టు నమిత్రం మొదలగువాటిని ఆయన తనిఖీ చేశారు. కుష్ఠురోగుల క్షేమ సమాచారం ఏరారిచారు.

తరువాత ఆయన కూకటపల్లిలోని శివానంద పునరావాస కేంద్రంలో చికిత్స పొందుతున్న కుష్ఠు రోగులను చూచారు. ఇప్పుడు మవులాలీలోవున్న కుష్ఠురోగుల గృహాన్ని కూకటపల్లికి మార్చడం జరుగుతుందని శ్రీ లూథర్ చెప్పారు. రోగుల సౌకర్యార్థం కూకటపల్లిలో అప్పుడే రు. 2 లక్షల ఖర్చుతో రెండు వార్డులు, ఒక వంటశాల, 42 కుటుంబ గదులు నిర్మించడం జరిగింది. 1000 మంది రోగుల వసతి గృహ నిర్మాణానికి నగర పాలక సంఘంవారు పథకం సిద్ధం చేశారు.

సాత్రాజపల్లిలో యువనాయక శిక్షణ శిబిరం

కరీంనగర్ జులై, 7:

స్థానిక నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో వేములవాడ సంవాయతి సమితికి చెందిన సాత్రాజపల్లిలో 21 రోజులు యువ నాయక శిక్షణ శిబిరం ఏర్పాటు నడిపారు. ఈ శిబిరాన్ని సమితి అధ్యక్షులు శ్రీ సి. హెచ్. భగవంతరావు ప్రారంభించారు. సమావేశానికి శ్రీ వి. ఎ. రాఘవరావు సిరిసిల్ల విద్యుత్ సరఫరా సహకార సంఘం సరల్ మేనేజర్ అధ్యక్షత వహించారు.

మల్యాల గంగాధర, సిరిసిల్ల వేములవాడ కరీంనగర్ బ్లాకుల నుండి మొత్తం వంద మందికి పైగా యువకులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు.

సర్వోదయ నాయకులు శ్రీ బి. వెంకట రామారావు శ్రీ చుండి జగన్నాథం, ఈ శిబిరంలో ప్రసంగించారు.

ఈ శిబిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, శారీరక కార్యక్రమాలు, సాంఘిక సేవ అనే విషయాలపై చర్చించారు. రానున్న సంవత్సరానికై ఒక ప్రణాళికను సిద్ధంచేసి, ఆ ప్రాంతం యువజనసంఘాలు ఈ ప్రణాళికను అమలు జరుపాలని నిశ్చయించారు. యువజన సమన్వయ కర్త శ్రీ రామారావు ఈ శిబిరాన్ని నిర్వహించారు. వివరి సమావేశానికి శ్రీ భగవంతరావు అధ్యక్షత వహించారు.

తిరుమల బాలాజీ భవనంలో వేదపారాయణ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 8: తిరుమల—తిరుపతి దేవస్థానం ఏర్పరచిన ధర్మ ప్రతిష్టానం అధ్వర్యాన బాలాజీ భవనంలో నిన్న సాయంత్రం వేద పారాయణ ప్రారంభం అయింది.

దేవాదాయశాఖమంత్రి రాజా శ్రీ సాగి సూర్యనారాయణరాజ "సర్వజన పూజా విధానము" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. దేవాదాయశాఖ కమీషనరు శ్రీ కే. పురుషోత్తమనాయుడు పూజావిధానప్రాశస్త్యాన్ని, ధర్మ ప్రతిష్టాన లక్ష్యాలను గురించి చెప్పారు. శ్రీమాన్ త్రిదండి శ్రీమన్నారాయణజియర్ శ్రీ చెలికాని అన్నారావు ధర్మ ప్రతిష్టాన లక్ష్యాలను గురించి చెప్పారు. శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి వేదంయొక్క పరమార్థాన్ని, వేదపారాయణ ప్రాశస్త్యాన్ని గురించి ఉపన్యసించారు. వేదంలో కొన్ని మంత్రాలు గర్భిణీ స్త్రీలు వింటే, గర్భ విచ్ఛిత్తి అవుతుందని, ఏవిధంగా ఎవరు వేదం చదవాలో వేదమే స్పష్టంగా చెప్పిందన్నారు. నిత్యమూ వేద పారాయణమువల్ల వేదంలో చెప్పిన ఫలితాలు లోకానికి లభించగలవన్నారు. వేదం చెప్పిన విధి నిషేధాలను తప్పక పాటించి తీరాలన్నారు.

శ్రీ భాస్కరమూర్తి స్వాగతం చెప్పారు.

కైరో, జులై 8: ఈజిప్టు ఎడారిలోని పశ్చిమప్రాంతాన్ని స్వాహా చేయటానికి లిబియా ప్రాలకులు ఒక పథకం వేశారని ఈజిప్టు భద్రతా శాఖ ఏజెంటు వెల్లడించారు.

లిబియా ప్రోత్సాహంతో ఈజిప్టులో కార్యకలాపాలు సాగిస్తున్న ఒక రహస్య సంస్థ సభ్యులను పట్టుకోవడంతో ఈ విషయం బయటపడింది.



బొంబాయిమార్కెట్

బొంబాయి, జూలై 8 :—

బొంబాయి మార్కెట్‌లో నేటి కో జింగు ధరలు ఇట్లా వున్నాయి :

క్వాండర్డ్ బంగారం	545—00
వెండి — (స్పాట్)	1180—00
పత్తి (స్పాట్) :—	
బెంగాల్ దేశీ	548 టు 570
దోల్లేరా	660 టు 745
జరిల్లా	703 టు 760
విజయ్ బోల్	798 టు 829
మూనగింజలు (ఫ్యూచర్స్) :—	
ఆముదాలు (జులై)	రు. 168—00
,, (సెప్టెంబర్)	రు. 170—12
అవిసెవిత్తులు (జులై)	రు. 217—00
,, (సెప్టెంబర్)	రు. 223—50
మూనగింజలు (రెడీస్) :—	
వేరుశనగలు బోల్డ్ —రెడీ	రు. 162—00
వేరుశనగలు నిజామ్—రెడీ	163—00
వేరుశనగలు —	
కోరమాండల్ — రెడీ	రు. 168—00
వేరుశనగలు క్వాలిటీ (రెడీ)	163—00
వేరుశనగమూనె —రెడీ	రు. 73—75
అవిసెవిత్తులుచిన్నవి (రెడీ)	రు. 106—00
అవిసెవిత్తులు బోల్డ్ (రెడీ)	రు. 109—00
అవిసెనూనె (రెడీ)	రు. 48—00
ఆముదాలు (రెడీ) మద్రాస్	రు. 84—00
ఆముదాలు బోల్డ్ (రెడీ)	రు. 82—00
ఆముదం — మొదటి పట్టు (రెడీ)	రు. 41—00
ఆముదం—కమర్షియల్	రు. 35—75
మెంథాల్ (రెడీ)	రు. 670—00
పొదరసం (రెడీ)	రు. 4550—00
కర్పూరం (రెడీ)	రు. 43—00
లవంగాలు (రెడీ)	రు. 2930—00
జాపత్రి (రెడీ)	రు. 1330—00
కొబ్బరినూనె (రెడీ)	రు. 74—50
మాళ్లు :—	
నేషనల్ కోస్ట్ మొదటి 100	రు. 36—80
నేషనల్ కోస్ట్ మొదటి 120	రు. 26—72
నేషనల్ కోస్ట్ మొదటి 150	రు. 24—93
సెంచరీ కోస్ట్ మొదటి 100	—
సెంచరీ కోస్ట్ మొదటి 120	రు. 26—15
సెంచరీ కోస్ట్ మొదటి 150	రు. 24—80
పంచదార :—	
"సి" (క్వింటాల్)	రు. 401—00
"డి" (క్వింటాల్)	రు. 398—00
వేరుశనగ ఎక్స్‌పెల్లర్—నూనెసిట్టు (రెడీ)	

శాంతి ఉత్పాదన సదస్సుపై భారత్-జర్మనీ చర్చలు

కాశ్మీర్‌లో అత్యవసర పరిస్థితి అమలుకు కఠిన చర్యలు: షేక్ అబ్దుల్లా ఉద్ఘాటన

మత సంస్థల నిషేధానికి పూర్తి మద్దతు

శ్రీనగర్, జులై 8 : జమ్మూ కాశ్మీర్‌లో అత్యవసర పరిస్థితిని అమలుపరచడానికి రాష్ట్రప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోగలదని ముఖ్యమంత్రి షేక్‌అబ్దుల్లా నేడు శాసనసభలో ప్రకటించారు. నిషిద్ధ సంస్థల కార్యకలాపాలను నిరోధించడానికి కూడా ప్రభుత్వం తగు చర్యలను తీసుకోగలదని ఆయన చెప్పారు.

ఒక సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ 'భారతదేశంలో అంతరంగిక భాగమైన' జమ్మూ, కాశ్మీర్ దేశంలో అంతరంగికంగా సమాదం ఏర్పడిన ఇట్టి పరిస్థితిలో తనకేమీ పట్టనట్టు విడిగా వుండబోదని ఆయన స్పష్టం చేశారు.

అత్యవసర పరిస్థితి నిబంధనలను ఈ రాష్ట్రానికి కూడా వర్తింప చేయడానికి శాసనసభ నేడు అంగీకారాన్ని తెలిపింది.

26 సంస్థలను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన ఉత్తరువు రాష్ట్రంలోని జమాత్—ఏ— ఇస్లామీ సంస్థకు కూడా వర్తిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సంస్థలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలే వీటి ప్రధాన కార్యాలయాలుగా వ్యవహరిస్తున్నాయని, అందువల్ల ఇట్టి పాఠశాలలన్నిటినీ స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని ఆయన చెప్పారు.

ఈ సంస్థలు కార్యకలాపాలు విడివిగా సాగుతున్న కొన్ని ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించినదని, ఈ ప్రాంతాలలో చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఆందోళన సాగిస్తే గట్టిచర్య: మీనన్

త్రివేండ్రం, జులై 8 : అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా ఆందోళనలకు పూనుకునే వారిపైన, విద్యాసంస్థలలో సమ్మెలు లేక ప్రదర్శనలకు పూనుకునే వారిపైన ప్రభుత్వం గట్టిచర్య తీసుకుంటుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ నిన్న రాజకీయ పార్టీల నాయకులను విద్యారులను తీవ్రంగా హెచ్చరించారు.

ఆయన ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కొన్ని రాజకీయపక్షాలు ఆందోళన జరపనున్నట్లు ప్రభుత్వానికి వర్తమానం వచ్చిందని, ఎటువంటి పరిస్థితులలోను తాము దీనిని సహించబోమని చెప్పారు.

కొద్ది మంది విద్యార్థులవల్ల తరగతులను బహిష్కరిస్తే విద్యాసంస్థలను మూసివేయబడ్డని విద్యాసంస్థల అధిపతులకు ఆదేశాలివ్వబడినట్లు ఆయన తెల్పారు.

ఏ సంస్థయినా హర్తాల్‌కు పిలుపునిస్తే దానిని బాధరు చేయబడ్డని ఆయన కార్మిక వర్గానికి, వర్తకులకు విజ్ఞప్తిచేశారు.

మావో సందర్శన్ మర్మం: ప్రపంచ నాయకుల భయం

బాంకాక్, జులై 8 : రాజకీయ నాయకులు మామూలుగా తమకు శకునాలలో నమ్మకం లేదంటారు. లేదనే వారికే నమ్మకం ఎక్కువ. ప్రతిరోజూ ఏ ముత్తైదువునో ఎదురుగా రప్పించుకునే సందర్భాలు అరుదుకావు.

కొందరు రాజకీయ నాయకులు తమ నమ్మకాలను దాచుకోరు. ముఖానే చెప్పివేస్తారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ అధినేత మావో ముఖం చూచిన విదేశీనాయకుడు మట్టి కరుస్తాడని ప్రపంచ రాజకీయ నాయకులలో ఒక నమ్మకం వుంది. ఆ విషయం మావోలో సహా అందరికీ తెలిసినా ఎవరూ బయటికి చెప్పరు.

అయితే గతవారం మావోను దర్శించిన థాయ్‌లాండ్ ప్రధాని కుక్రిట్ ప్రయోజ తాను విన్న విషయాన్ని మావోసేటుంగ్‌కు ముఖం మీదే చెప్పివేశారు.

'మిమ్మల్ని కలుసుకొని తిరిగి వెళ్లిన విదేశీ నాయకులకు స్వదేశంలో అదృష్టం వక్రిస్తుందని విన్నాను' అని శ్రీప్రయోజ అన్నారు.

ఇందుకు మావో చెప్పిన సమాధానం యిది 'నేను, ఆ మాటా విన్నాను. నన్ను కలుసుకొని తిరిగి వెళ్లిన బ్రిటిష్ మాజీ ప్రధాని ఎడ్వర్డ్ హీత్, అమెరికా మాజీ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, జపాన్ మాజీ ప్రధాని కకుయీ తనకా యిందుకు ఉదాహరణలు.'

అందు మీదట శ్రీ ప్రయోజ 'నేను నా దేశపు మైత్రిని మీకు అందచేయటానికి వచ్చాను' అన్నారు.

అంతట మావో ఆయనను ఎగాదిగా చూచి ,నీకు దురదృష్టం పట్టదు'అన్నారు.

ఈ సంభాషణ పాఠాన్ని శ్రీ ప్రయోజ స్వయంగా వెల్లడించారు.

నిజామాబాద్ బీడీకార్మికుల సమ్మె విరమణ వార్త : కార్మిక సంఘం ఖండన

నిజామాబాద్, జులై 3 : ఇక్కడ బీడీ కార్మికుల సమ్మె విరమించబడినట్లు, పి.టి.ఐ. ఇచ్చిన వార్త సరికాదని బీడీ కాంగార్ యూనియన్ నాయకుడు శ్రీ ఎ. ఎస్. పోశెట్టి ప్రకటించారు. ప్రజలను మభ్య పెట్టటానికి బహుశా అధికారులు ఆ వార్తను ఆ వార్తా సంస్థకు అందజేసి వుంటారని ఆయన అన్నారు. (స్టా. వి.)

నగర వార్తలు

సింధీ నాయకుని పుట్టినరోజు నిర్వాహక సంఘం

సింధీ నాయకుడు డాక్టర్ జటానంద రాష్ట్రవాది 55వ జన్మదినం ఈ నెల17న జరుగుతుంది. సభా నగర్‌లోని స్వామి ప్రేమానంద అధ్యక్షతను వివిధ రంగాలలో ముఖ్యులైన కొందరు సమావేశమై ఇందుకుఈ దిగువ వారితో ఒక నిర్వాహక సంఘాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు శ్రీ సి. యన్. రావు కన్వీనరు డాక్టర్ ఎ. ఆర్. ఖాన్ సభ్యులు: డాక్టర్ సరాన్ సింగ్, శ్రీమతి కమలా దేవి, శ్రీ శివనాగప్ప, కవిరాజతన్మీ ప్రసాద్, శ్రీ అలెగ్జాండర్, శ్రీ బన్సారీలాల్ జైన్, మరి జేరూమల్ శ్రీ దుర్గాసులు.

పట్టాభిరామ ఆలయం

మూసీ ఒడ్డున శ్రీ సమర్థ నారాయణ మహారాజు ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న పట్టాభిరాము ఆలయం నిర్మాణానికి ఉదారబుద్ధిగల సంపన్నులు, దాతలు సరిగిన సిరాళా లివ్వాలని ఆ దేవాలయాన్ని దర్శించిన దేవాదాయ మంత్రి రాజా శ్రీ సాగి సూర్యనారాయణరాజ విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదివరకు అక్కడ శ్రీ ఆంజనేయ, శుభ్రర ఆలయాలు ఉద్ధరింపబడటం ప్రశంసనీయమని, ఈ కార్యక్రమానికి అందరూ తోడ్పడాలని మంత్రి కోరారు.

లైసెన్సులేని దుకాణాలు

లైసెన్సు లేకుండా నడుపుతున్న కిరాణా ఆహార ధాన్యాలు, పిండిమరలు, స్టైలు టాక్సీ, సిటాలు వగైరా 14 దుకాణాల నుంచి కార్పొరేషన్ సంవారి న్యాయస్థానం రు. 315 జరిమానా వసూలు చేసింది. నాలుగు కేసులను మామూలు కోర్టుకు బదిలీ చేయడం జరిగింది.

మండలి అభినందన సంఘం

శ్రీ నూమిడి పూడి ఆనందం అధ్యక్షులుగా శ్రీ మండలి వెంకట కృష్ణ రావు అభినందన సంఘం ఏర్పాటైనది. ఆగస్టు 4న శ్రీ మండలికి 50వ జన్మ దినోత్సవ సభ జరుపుతారు. ఈరోజు కొక సంచికను ప్రచురిస్తారు. రవీంద్ర భారతిలో అభినందన సభ జరిపి సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తారు అని శ్రీ నరసింహారావు వ్రాస్తున్నారు.

శ్రీ డి. సంజీవరెడ్డి రాక

ఆంధ్ర ప్రదేశ్ జాతీయ కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవరెడ్డి అంతర్జాతీయ కార్మికసభకుహాజరైన తరువాతజనీవా నుంచి జూలై 12వ తేదీరాత్రి ఢిల్లీకిచేరుకుని హైదరాబాద్ వస్తున్నారు. తిరుగు దారిలో ఆయన బెల్జియం, డెన్మార్క్, లండన్, మరి కొన్ని నగరాలు చూశారు.

రాబడిపన్ను అధికారి ప్రకటన

ప్రతి సోమవారం రాము ఎవ్వరు వచ్చినా తమ కార్యాలయంలో కలుసుకుంటామని ఇన్‌కంటాక్సు కమీషనరు ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్బందులు పడేవాళ్ల సూచనలు చేసేవారు ఆలోజన ఆయన్ను కలవవచ్చు. అత్యవసర విషయం ఉంటే ఏరోజైనా సెలవులోజు మినహాగా కలవవచ్చు.

ఏకపాత్రాభినయం

నవ్యనాటక కళాసమితి ఆగస్టు ఆఖరి వారంలో ఏకపాత్రాభినయంలో పోటీలు ఏర్పాటు చేయదలచినదని కార్యదర్శి శ్రీ వేమరాజు నరసింహారావు వ్రాస్తున్నారు. డా: ఎ. రాజగోపాలరావు వ్రాసిన ఖడ్గతిక్కన ఇవి తుదివర్తంగా పోటీలు జరుగుతాయి. జూలై 30వ తేదీ పోటీ ప్రవేశానికి ఆఖరు గడువు.ఇచ్చిపంపిన్నాక కాకా బాయుకుండ జ్ఞప్తి చేస్తూంగా ఈ నెల 25న సాయం. సి. ఎ. లో సంగీత కచేరీ ఏర్పాటు చేస్తున్నారు. పాల్గొన దలచినవారు కార్యదర్శిని కలుసుకోవాలి.

ఎండోమెంట్సు కమీషనరువారి కార్యాలయం,

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

Notice in C.No. C5/30801/72-1 dt. 3-6-75

1966 ఏ. పి. సి. అండ్ హెచ్. ఆర్. ఇ. చట్టం 17 సెక్షన్ 74 (i) నిబంధనక్రింద నోటీసు.

చిత్తూరు జిల్లా, పుత్తూరుతాలూకా, వారాయణవరం గ్రామం శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయపు కార్యనిర్వహణాధికారి ఈ క్రింది అనుబంధంలోని పెద్దూలు దాఖలా భూమి యు. 1.76 సెంట్లను విక్రయించుటకై టెరకాన్తు చేసియున్నారుగాన, టూ వ్యవహారములో ఆసక్తిగల వ్యక్తులు తమకు గల ఆక్షేపణలను లేదా యివ్వదలచిన సలహాలను లిఖిత పూర్వకంగా ఈ ఆఫీసుకు 31—7—75 తేదీన, ఆ లోపుగాఅందునట్లు దాఖలుచేయవచ్చునని యిందు మూలముగా తెలియపర్చబడ్డది.

ఈ వ్యవహారమును గూర్చి హైదరాబాద్, నాంపల్లిలో గల తన కార్యాలయంలో కమీషనరుగారు 31—7—75 సా. 2 గంటలకు విచారణజరుపుదురు. సదరు విచారణకు హాజరు కానిచో పరోక్షంలో విచారించి తగు విధమైన నిర్ణయము చేయబడును.

షెడ్యూలు

(ఎ) ఉద్దేశించిన వ్యవహారము యొక్క తరహా: బహిరంగవేలంలో భూమివిక్రయము

(బి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు సంబంధించిన పూర్తి వివరములు అనగా సర్వేనెంబరు, విస్తీర్ణము మరియు మునిసిపల్ పరిహద్దులలో వున్నయెడల వార్డు నెంబరు యింటి నెంబరు వగైరాలు.

స. నెం.	విస్తీర్ణము.	సరిహద్దులు
131/2	యు. 0.98 సెంట్లు	తూర్పు: ముత్తపురెడ్డిగారిభూములు
131/6	0.78 సెంట్లు	పడమర: ముద్దిగుంట రోడు
		ఉత్తరం: ఉప్పు కాలువ.
		దక్షిణం: రంగప్పగోవిందరెడ్డిగార్లభూములు.

(సి) ఈ వ్యవహారములోని ఆస్తులపై లాండు రెవెన్యూ,సెస్సు,క్విట్‌రెంటు, గ్రౌండ్ ప్రాపర్టి టాక్సు వగైరాలతో బకాయి చేసిన రెవెన్యూ, స. నెం. 131/2 రు.10.56 స. నెం. 131/6 రు 8.40

(డి) ఈ ఆస్తులకు గల లావాదేవీలు వగైరా: ఏమీలేవు.

(ఇ) ఈ వ్యవహారము తనఖాకు సంబంధించినదయితే, ఎంత మొత్తమునకు తనఖా పెట్టదలచినది.

(ఎఫ్) ఈ వ్యవహారము అమ్మకమునకు సంబంధించినదయితే ఆశించు సుమారు ధర రు. 1300.

(కమీషనరు వారి పుత్తర్వులో)

ఏ. వి. సూర్యారావు,

సి. ఏ (జి) టు కమీషనరు

భారత ప్రభుత్వము

తంతి తపాల శాఖ

ఈ క్రింది పనులు చేయుటకుగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సివిల్ డివిజన్ (పి&టి) హౌస్ నం. 3—4—847, బర్కత్‌పురా హైదరాబాద్—500027 వారిచే అయిటం రేటు సీల్డు టెండర్లను అయిటము 1కి తేదీ 11.7.75 నాటికిని, (2) అయిటమునకు తేదీ 23—7—75 నాడు సా. 3 గం. వరకు కోరబడుచున్నవి.

(1) కాశీబుగ్గ—532222వద్ద లోపలి మరియు వెలుపలి సర్వీసులలో సబ్ పోలిఫోన్ ఎక్చేంజి భవనము నిర్మించుట. ఎస్టిమేటు విలువ రు. 1,11,262 ఎర్నెస్టు మనీ రు. 2782 కాలపరిమితి 15 నెలలు.

(2) సిర్‌పూర్ భాగిజనగర్ 504296 వద్ద లోపలి మరియు వెలుపలి సర్వీసులలోసబ్ పోలిఫోను ఎక్చేంజి భవనం నిర్మించుట. ఎస్టిమేటు విలువ రూ. 69,727ఎర్నెస్టుమొత్తం రూ. 1743 కాలపరిమితి 9 నెలలు.

టెండరు ఫారములు మరియు నిబంధనలతో అయిటము (1) నకు రూ. 10.35 వంతున తేదీ 10—7—75 వరకును అయిటము (2) నకు రూ. 5—18 వంతున తేదీ 22—7—75 వరకును ప్రస్తుతపు ఎస్టిమేటాన్ని సర్టిఫికేటు ఏరియా: కంట్రాక్టరుగా సబ్డివిజన్లో చేసినట్లు నిదర్శనము జతపర్చి సంపీ పొందవచ్చును. టెండర్లు కంట్రాక్టరు 3 (B&R) తరగతి లేదా అంతకు 4 (B&R) వారినుండి కూడా కోరబడుచున్నవి. పూర్తి వివరములకు తేదీ 2, 9 & 16—7—75 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 710(226)/75

జంటనగరాలలో సినిమాలు

హైదరాబాదు, జూలై 8 :

తెలుగు:

అన్నదమ్ముల అనుబంధం	సుదర్శన్ 70 ఎం. ఎం. మీరా
	ఆప్సరా, కమల్, పారడైజు
దసరాబుల్లోడు	సాగర్
బాబు	వెంకటేశ, సెంట్రల్
అమ్మాయిల శపథం	బసంత్
అన్నదమ్ముల కథ	దీపక్, చిత్రాణి
సంసారం	సంగం, రాజేశ్వర్
దేవదాస్యోగ	శాంతి, అంజలి
రాముని మించిన రాముడు	సుదర్శన్ 35 ఎం. ఎం. అలంకార్
నిరాధినువ్వు	శారద
యశోదకృష్ణ	జగత్, శోభన, అమర్
నవీనసమాధి	బాలాజీ
నిలువు దోపిడి	ప్రభాత్
తర్లి కొడుకులు	టిగర్

హిందీ:

జన్మ	నటరంగ్, స్కైలైన్
శ్రీ 420	సుధ, షాన్, ప్రకాశ్
రోటీ	రూపా
ఆర్మీ	రూపా, మినర్వా
జీత్‌కే ఉస్ పార్	డ్రీంలాండ్
ఖైసే కో ఖైసా	కల్పనా
ఉమర్ ఖయ్యాం	జమ్మూద్, అజంతా
కేర్ కేర్ మే	అశోక్, అప్సానంగిర్
చోరీ మేరా కామ్	అల్కా, రామకృష్ణ 35 ఎం. ఎం., నటరాజ్
అవారా	పాలస్
దీవార్	రామకృష్ణ 70 ఎం. ఎం. రాయల్
మస్‌కే చస్‌కే	
జూలీ	దిల్‌షాద్
ధర్మాత్మ	విక్రాంతి
ఫిదాయి	శీష్‌మహల్
అన్‌టీ	శ్రీ శాయి
ఆ గలే లగ్ జా	మనోహర్
ఫూల్ అపూర్ పత్థర్	బియా

ఇంగ్లీషు:

999 మిషన్ హాంగ్‌కాంగ్	రీజెంట్
ఇన్—జి—సెన్	లైట్‌హౌస్
బిగ్ పారడైస్	టివోలి
డాన్ కర్ డాన్ అంబర్	షాదా

ఉదయంసినిమాలు

తెలుగు :

విజేత కేవదాసు—రూపా,రూబీ	
ధర్మదాత—ప్రభాత్	
భలే రంగడు—సంగం	
మూగ మనసులు—సుదర్శన్ 35 ఎం. ఎం.	
ఆదృష్టవంతులు—సుదర్శన్ 70 ఎం. ఎం.	
పండన వనం—బాలాజీ	
గుండమ్మకథ—కమల్	
బొమ్మా—బొరుసా—కల్పనా	
గుండెలు తీసిన మొనగాడు—వెంకటేశ	
లక్ష్మీ కటాక్షం—శాంతి	
నూనగాళ్లకు మొనగాడు—సాగర్	
మొనగాళ్లకు మొనగాడు—దీపక్	
లోకం చుట్టిన వీరుడు—మీరా	
లవ్—ఇన్—ఆంధ్ర—పారడైజు	
ఫట్టీ విక్రమార్క—షాన్	

హిందీ

సిక్ ముట్టీలన్‌మాన్—దిల్‌షాద్	
ఎలాన్—టిగర్	
రజనీగంధ—అశోక్	
అంబర్—అత	
లవ్లీ—సిస్టీ—స్కైలైన్	
పోటీ పిక్నిక్—జసంత్, విక్రాంతి	
అంకుర్—నటరంగ్, ప్రకాశ్	

ఇంగ్లీషు

గ్రాండ్ ప్రిక్స్—నటరాజ	
హౌస్ ఆఫ్ కర్డ్స్—సంగీత	

ఉదయంసినిమాలు

సాత్రాజపల్లిలో యువనాయక శిక్షణ శిబిరం

ఉపయోగించండి, వాడుపు చేయండి- ప్రతిసారీ రూ. 4 కంటె అధికంగా

టాటాస్ తేజ్ తో

టాటాస్ తేజ్ తో తదితర ఖరీదైన డిటర్జెంటు పౌడరు లాగా చక్కగా ఉతుకుకొనండి

తేసలు ధరే తక్కువ దీని మూలంగా రూ. 4 కంటె హెచ్చు పొదుపు, అయినప్పటికీ, ఉతుకు ఏ ఇతర ఖరీదైన డిటర్జెంటు పౌడరులాగా ఉత్తమం, ఉజ్వలం, మరియు తెలుపు! సున్నితమైన బట్టలను సురక్షితంగా ఉతికేటందుకు కూడా


TATA'S TEJ
COMPACT DETERGENT POWDER
1000 g.
टाटा का तेज
Only one tablespoon to half a bucket of
(3 g. per litre)
TATA'S TEJ
COMPACT DETERGENT POWDER
THE TATA OIL MILLS CO. LTD.
MADE IN IN

ఓం
వేదధర్మో విజయతే

ఆస్తిక మహాశయులకు, అనంతపురం యందు తేది 13—7—75 నుండి 19—7—75 వరకు, శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రుల వారి సప్తాహము, ఆధ్యాత్మిక పారాయణములు, కాలజ్ఞానతత్త్వ విచారములు, అఖండ భజన, హరికథాకాలక్షేపము అతి వైభవముగా జరుపబడును. శ్రీశ్రీశ్రీ జగద్గురువులు పోతలూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పీఠమును ఆహ్వానింపబడినది. భక్తులు విచ్చేయ ప్రార్థన.

చందాలు పంపువారు యీ దిగువ విలాసమునకు పంప వేడుక.

కె. ఆదిమూర్తి, కోశాధికారి

రిటైర్డు ప్రొహిబిషన్ సర్కిలు ఇన్స్పెక్టరు, రామచంద్రనగరు, అనంతపురం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము (ప్రజాపనులశాఖ)

టెండరు నోటీసు

ఈ క్రింది సామాగ్రిని సప్లయిచేయుటకుగాను పేరుగల ఫారములనుండి సీలువేసిన టెండర్లు కోరబడు చున్నవి.

టెండరు నోటీస్ నం. 5/75—76.

1. 10 హెచ్.పి. 960 ఆర్.పి.ఎం., 3 ఫేజ, 50 సైకిల్స్, 400/440 వోల్టులు, స్క్విరల్ కేజి యింజక్షన్ మోటార్, స్టార్టింగునందు 200 పూర్తిలోడ్ టార్క్యూ. 6 నంబర్లు

టెండరు నోటీసు నం. 6/75—76.

1. వర్మ్ రెడిక్స్ 60:1 రేషియో ఇన్—పుట్ 10 హెచ్.పి., ఆర్. పి. ఎం. 960, అవుట్—పుట్ టార్క్యూ. 454 కేజీలు. మీటర్. 6 నెంబర్లు

టెండరు నోటీసు నెం. 7/75—76.

1. ఎస్ కె ఎస్ డబుల్ రో సెల్ఫ్ ఎలైనింగ్ రోలర్ బేరింగ్స్ నెం. 22216 సి. 72 నెంబర్లు

టెండరు నోటీస్ నెం. 8/75—76.

1. 143 మి.మీ. వెడల్పు × 25 మి. మీ. మందము మరియు 2000నుండి 4000 మి.మీ. పొడవుగల కాస్ట్స్టీల్ప్లీట్లు. 24 నెంబర్లు

టెండరు నోటీస్ నం. 9/75—76.

1. 10 హెచ్. పి. మోటార్ 960 ఆర్. పి. ఎం. నకునరిపడు మాగ్నెటిక్ బ్రేక్‌లు. 6 నెంబర్లు

టెండరు నోటీస్ నెం. 10/75—76.

1. కాస్ట్స్టీల్ గీర్ బ్రేకులు 12 నెంబర్లు

ప్రతి ఒక్క టెండరు నోటీసు ఒక ప్రత్యేక టెండరుగా భావింపవలెను.

ప్రతి టెండరునకు టెండరు డాక్యుమెంట్లును పూర్తి వివరణలతో మరియు షరతులు మరియు నియమములతో ప్రతి సెట్టునకు విడిగా రూ. 8—32 పై. లను చెల్లించి తేది 1—8—75 నుండి 12—8—75 వరకు ఏ పనిదినమునైనా ఉదయం 10.30 నుండి సా. 5—00 గం. మధ్య జనరల్ సూపరింటెండెంట్, పి. డబ్ల్యు. వర్క్షాప్ డివిజన్, శీతానగరం (పిన్‌కోడ్ నం. 522501) గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునుండి పొందవచ్చును.

టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పొందవలెనన్న టెండరు డాక్యుమెంట్ల ఖరీదునకు రూ. 2—50 పై కలిపి సెట్టు ఒకటికి మొత్తం రూ. 10.82) పోస్టలు ఖర్చులకై పోస్టలు రవాణా ఆలస్యములు లేకుండుటకై సాధ్యమైనంతమందుగా పంపవలెను. ఇట్లు పోస్టుద్వారా పంపబడుటలో జరుగు ఏవిధమైన ఆలస్యములకు యీ ఆఫీసు బాధ్యత వహింపదు.

టెండరు దాఖలుచేయుటకు ఈ క్రింది తేదీలయందు సా. 4.00 గం. లకు పోజరుకాదలచిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

1.	టెండరు నోటీస్ నెం.	5 75—76	...	23—8—75.
2.	టెండరు నోటీస్ నెం.	6 75—76	...	25—8—75.
3.	టెండరు నోటీస్ నెం.	7 75—76	...	26—8—75.
4.	టెండరు నోటీస్ నెం.	8 75—76	...	27—8—75.
5.	టెండరు నోటీస్ నెం:	9 75—76	...	28—8—75.
6.	టెండరు నోటీస్ నెం.	10 75—76	...	29—8—75.

(సం) జి. వి. నరసింహులు,
జనరల్ సూపరింటెండెంట్,
పి. డబ్ల్యు. వర్క్షాప్స్ డివిజన్,
శీతానగరము, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

DIPR No. 784/Advt/75

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ
ఏడవ డ్రా 13-7-1975
సాయంకాలము 6 గంటలకు
తిరుపతిలో
శ్రీ త్యాగరాజస్వామివారి దేవాలయ ఆవరణలో
మీ అభిమాన తారలు
చంద్రకళ ✿ కాంచన
లక్కీ నంబర్లు తీయుదురు
ప్రతి సీరీసులో
మొదటి బహుమతి
రు. 1,00,000
మరియు వేలాది బహుమతులు
టికెట్టు విలువ రూపాయి మాత్రమే
టికెట్టు నేడే కొనండి

సైశ్వర్ ఆఫ్ స్టేట్ లాటరీ హైదరాబాద్
బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువి
గ్యారంటీ చేయబడినవి.

Kalpa/apal/14/75 ఇ

బలహీన వర్గాలకు దేవాలయ భూములు పంపిణీపై త్వరలో చట్టం సవరణ: ముఖ్యమంత్రి ప్రకటన

విజయవాడ, జులై 7: దేవాలయాల ఆధీనంలో వున్న భూములను బలహీన వర్గాలకు, పేదలకు పంచి పెట్టాలని ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం గైకొని అందుకు అనుగుణంగా దేవాదాయ చట్టాన్ని సవరించగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు నిన్న ఇచ్చట ప్రకటించారు.

స్థానిక జైహింద్ టాకీస్‌లో జరిగిన సీటీ బలహీనవర్గాల, మైనారిటీల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కృష్ణాజిల్లాలో అత్యధికంగా బలహీనవర్గాలకు జరిగినంత ఎక్కువ సహాయం మరే యితర జిల్లాలో జరగలేదని పేర్కొన్నారు. ప్రధాని 20 సూత్రాల కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని నెలలోనే అమలుజరుపుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

విజయవాడలో అనేక చోట్ల పేదలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారనీ, మునిసిపల్ కార్యకలాపాలకు అడ్డంరాకుండా వున్న సందర్భాలలో యిటువంటి భూములను ఆక్రమించుకున్న వారికి శాశ్వత పట్టాలు యివ్వాలని కలెక్టరుకు ఆదేశాలు యిచ్చినట్లు కూడా శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

విజయవాడలో యిప్పుడున్న సైకిల్ రిక్షాల సంఖ్యలో 20 శాతం మేరకు కొత్త లైసెన్సులు (సుమారు 375) మంజూరు చేసినట్లు కూడా ముఖ్యమంత్రి అన్నారు.

బలహీన మైనారిటీ వర్గాల వారు అమితోత్సాహంతో జరిపిన యీ సభకు రాష్ట్ర భవనాలు రోడ్లుశాఖమంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు అధ్యక్షత వహించారు. సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణకూడా ప్రసంగించారు. హరిజనులకు అన్యాయం జరిగే ఏ చర్యను ఆమోదించబోనని ముఖ్యమంత్రి పోమీ యిచ్చారు.

సభా ప్రారంభంలో సమావేశం కన్వీనరు శ్రీ కృష్ణమూర్తి స్వాగతం చెబుతూ ప్రభుత్వం చెబుతున్నంతగా పేదలకు బలహీన వర్గాలకు న్యాయం జరగటంలేదనీ, ముఖ్యమంత్రి యీ విషయంలో గట్టి చర్య తీసుకొనాలని కోరారు. వివిధ విభాగాల ప్రతినిధులు ముఖ్యమంత్రికి, యితర నాయకులకు పూలమాలలు వేశారు. వినతి పత్రాలు సమర్పించారు.

శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన్ని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నాయకత్వాన్ని పూర్తిగా బలపరుస్తూ సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ముఖ్యమంత్రికి, విద్యామంత్రికి సన్మానం

ప్రపంచ తెలుగు మహాసభలను జయప్రదంగా నిర్వహించి తెలుగు జాతికే కీర్తి తెచ్చినందుకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును, విద్యామంత్రి శ్రీ వండలి వెంకటకృష్ణారావును నిన్న స్థానిక రాజకుమారి టాకీస్‌లో జరిగిన పెద్ద బహిరంగ సభలో సన్మానించారు.

తెలుగు మహాసభల సమయంలో సన్మానించటానికి వీలు కలుగని శ్రీ నాన్ (బుర్రకథ) శ్రీ ఓలేటి వెంకటేశ్వర్లు, శ్రీ వీడిది కామేశ్వరరావు, శ్రీ పూటుకూరి నరసింహారావు, శ్రీ గురజాడ రాఘవశర్మ, శ్రీ తులిబందుల నాగేశ్వరరావు, శ్రీ తంగిరాల వీరరాఘవరావు, శ్రీభాస్కరరాజు, శ్రీ మానికొండ సత్యనారాయణగార్లకు ముఖ్యమంత్రి సన్మానం చేశారు.

ఈ సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ అసిఫ్‌పాషా (మంత్రి) స్వాగతం పలికారు.

శ్రీ వి. బి. రాజు ప్రసంగిస్తూ తెలుగు మహాసభలను జయప్రదంగా నిర్వహించిన రాష్ట్రప్రభుత్వం తెలుగులోని మహాభారతం వంటి అత్యుత్తమ గ్రంథాలను హిందీ, ఇంగ్లీషులలో యితర పెక్కు భాషలలో రచింపచేసి ప్రచురించాలని కోరారు.

"తెన్నేటిని, సంజీవరెడ్డిని అరెస్టు చేయలేదు"

విజయవాడ, జులై 7: శ్రీ తెన్నేటి విశ్వనాథంను, శ్రీ సంజీవరెడ్డిని అత్యవసర పరిస్థితి సందర్భంగా అరెస్టు చేయలేదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి, అనంతపూరు నుండి బయలుదేరి వస్తుండగా కర్నూలు జిల్లాలో పోలీసు సిబ్బంది ఆయనను ఆపి ముందుకు పోవలదని విజ్ఞప్తి చేయగా ఆయన తిరిగి వెళ్లిపోయారనీ, ఆ తరువాత ఆయన గుంటూరుకు వచ్చినప్పుడు ఆయనే ప్రసంగించటానికి సభ ఏర్పాటు చేసేవారే లేకపోయ్యారనీ ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రికి, విద్యామంత్రికి సన్మాన పత్రాలు అందచేశారు. సన్మాన పత్రాలను పొరుట తరపున శ్రీ చదలవాడ వెంకటరావు అందజేశారు.

విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగిస్తూ, తెలుగు మహాసభల నిర్వహణ చరిత్రను వివరించారు. ప్రధాని ప్రకటించిన కార్యక్రమం అమలును ప్రజలు అవసరమైతే త్యాగాలు చేయాలని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ జె. పి. సంజీవరెడ్డి వంటి వారలు యిప్పుడు ఉద్యమాలు జరిపే పరిస్థితిలో రాష్ట్రం లేదనీ, ప్రశాంతంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుపుకుంటూ ప్రగతి సాధించటం ఎంతో అవసరమనీ అన్నారు.

గుంటుపల్లిలో పాఠశాల ప్రారంభోత్సవం

విజయవాడకు 10 కిలో మీటర్ల దూరంలోగల గుంటుపల్లిలో ప్రజల విరాళాల వలన నిర్మించిన శ్రీ రామకృష్ణ సరస్వతి నిలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ముఖ్యమంత్రి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు రాష్ట్ర భవనాల, రోడ్లు మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రికి పాఠశాల పాలకవర్గంతరపున అధ్యక్షుడు శ్రీ కొండయ్య సన్మాన పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రికి, భవనాలు రోడ్లు మంత్రికి, తదితర నాయకులకు సూతన వస్త్రాలు బహూకరించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ భాస్కరరావు స్వాగతమిస్తూ, మైలవరానికి కొత్తతాలూకాను మంజూరు చేయాలని కోరారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. కోటేశ్వరరావు ప్రసంగిస్తూ పరిషత్‌లో కొత్తగా ఉపాధ్యాయుల నియామకానికి గ్రాంటును మంజూరు చేయాలని కోరారు.

రాష్ట్ర భవనాలు రోడ్లు శాఖా మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు ప్రసంగిస్తూ మైలవరం ప్రాంతంలో 15 గ్రామాలకు విద్యుత్ సరఫరా మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది నుండి గన్నవరం, మైలవరం ప్రాంతాలకు నీటి ఎత్తిపోత పథకం మంజూరుఅయ్యిందనీ సర్వే జరుగుతున్నదనీ తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ నాగార్జునసాగర్ నుండి నూజివీడు, మైలవరం ప్రాంతాలకు నీటిసరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.

నిన్న మధ్యాహ్నం విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో నిర్మితమైన పాండురంగా స్టోన్‌వేర్ పరిశ్రమకు ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవ సభకు రాష్ట్ర భవనాల మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు అధ్యక్షత వహించారు.

నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి విజయవాడ పటమటలో గల బాడిగ శేషగిరిరావు సంస్థలో తాతావారి సూతన బట్టకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని 20 అంశాల కార్యక్రమంలో పేర్కొన్న వాహనాలకు జాతీయ పర్మిట్లు యిచ్చే విషయమై వారం పది రోజులలో వివరాలు అందగలవనీ, వీటి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనగలమనీ ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ ఎ. బి. రాజు అధ్యక్షత వహించారు.

ఉరవకొండ ప్రాంతం ప్రజల అవసరాలు: ఎంఎల్ ఎ. ప్రకటన

ఉరవకొండ, జులై 7: ఉరవకొండప్రాంతం రైతుల అవసరాలను వివరిస్తూ శాసన సభ్యుడు శ్రీ బుక్కట్ల బసప్ప ఒక ప్రకటన చేశారు.

ఉరవకొండ ప్రాంతం గుండా పోవు ఎగువ కాల్వ డీప్‌కట్ ప్రాంతానగల వంట బావులు కాల్వ లోతు వల్ల నీళ్లు తక్కువైనందున సోపిడి, చిన్న ముష్టూరు, పెద్ద ముష్టూరు యింద్రావతి రేణిమాకలపల్లి, నింబగుల్లు వరకు గ్రామాల రైతులు నష్టపడ్డారు. వారి కష్టాలు నివారించేందుకు తోడిపోత సాగు పథకంగాని, యే యితర సదుపాయంగాని చేయాలి. చీఫ్ యింజనీయరు వెంటనే ఆప్రాంతము పర్యటించి ఆ ప్రాంతంలో నష్టపడిన రైతులకు సరియైన సదుపాయం కల్పించాలని కోరుతున్నాను.

రాయలపల్లి, మాల్వ వగైరా గ్రామాల రైతులకు ఎగువ కాల్వ ద్వారా పంటలు పండించు సదుపాయం కల్పించుటను కూడా చీఫ్ యింజనీయరు పరీక్షించి తగు చర్య తీసుకోవాలని కోరడం జరిగింది.

ఉరవకొండ నీటి కుళాయిల స్కీముకు 17 గ్రామాలు పెనకలపాడు గ్రామం కలుపుకుని యింతవరకు మంజూరయిన మొత్తముగాక అదనంగా 2 లక్షల రూపాయలు మంజూరయింది.

వి. కొత్తకోట కొట్టాల, కౌకుంట్ల, పాలికి, హంచినహళ్లు, కూపిడి, అమిదాల పాల్యాలు, దోనేకల్లు, కొనకొండ్ల మొదలైన గ్రామాలకు త్రాగునీటి వసతి కల్పించుటకు సుమారు 3 లక్షల వరకు మంజూరు చేయడం జరిగింది.

విడుపన కల్లు, కుట్టాలపల్లి, జనార్దనపల్లు, ధర్మపురి గ్రామాలకు మంజూరయిన పంచనీళ్ల స్కీముకు గ్రామస్తులు చెల్లించవలసిన విరాళం మొత్తం మినహాయించాలని నిశ్చయించారు

ఉరవ కొండ ప్రాంతపు ఎగువ కాల్వ గుంతకల్లు బ్రాంచి కాల్వప్రాంతాన్ని యావత్తూ తనిఖీచేసి తోడిపోత సాగుస్కీము ద్వారం ఆయకట్టును పెంచేందుకు సత్వర చర్య తీసుకొనుటకు శ్రీ కృష్ణమూర్తి నాయుడు నీటిపారుదల శాఖ మంత్రి సాధ్యమైనంత త్వరగా ఆ ప్రాంతము పర్యటించుటకు ఒప్పుకున్నారు.

హరిజనులకు, గిరిజనులకు యితర వెనుకబడిన వారికి చెరి 3 లక్షలు, అవులు, గేదెలు, కొను నిమిత్తం యిప్పించుటకు కేటాయించడమైంది.

ఈ తరగతుల వారికి ప్రభుత్వం యేర్పాటు చేసిన కార్పోరేషన్‌లలో అప్పులు విరివిగా యివ్వ గలరు. పేదవారు ముందుకు వచ్చి సరసమై వడ్డీరేటు కిచ్చు అప్పులను తీసికొని వారివృత్తులను పెంపొందించు కొనవలెనని చేయు చున్నాము.

వివాహం

హైదరాబాదు, జులై 8: రిపబ్లిక్ ఫోర్జ్ మెనేజింగ్ డైరెక్టరు శ్రీ జి. కె. రెడ్డి తనకుమార్తె చి. సౌ. సతిమకు పుదుచ్చేరి నాస్తవ్యులు శ్రీ ఎస్. ముత్తు వెంకటపతిరెడ్డి కుమారుడుచి.మోహనరెడ్డికి వైభవంగా వివాహం చేశారు. గవర్నరు శ్రీ ఎస్. నీలం రెడ్డి, మంత్రులు, అధికారులు, అనధికారులు పలువురు హాజరై వధూవరుల నాశీర్వదించారు.

కరీంనగర్ జిల్లా ఉద్యోగ సాధక సంఘం

మంచెరియాల్, జులై 7: కరీంనగర్ జిల్లా ఉద్యోగ సాధక సంఘానికి జిల్లా కలెక్టరు చైర్మన్‌గా వుంటారు. జిల్లా పరిషత్ చైర్మన్ వైస్ చైర్మన్‌గ వుంటారు. శ్రీ ఎల్. ఆర్. వెంకటరావన్ (పిర్‌సిల్క్ లిమిటెడ్), సింగరేణి కాలరీస్ ఏజెంట్ (బెల్లంపల్లి) యాజమాన్యం తరపున సభ్యులుగా వ్యవహరిస్తారు. ఉద్యోగుల తరపున కేసోరామ్ సిమెంట్ ఫాక్టరీ ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ రఘురాజులు, శ్రీ బి. సి. ద్విరామ్ (కరీంనగర్) సభ్యులుగా వ్యవహరిస్తారు. పారిశ్రామిక శాఖ అసిస్టెంటు డైరెక్టరు, శాసనసభ్యులు, స్టూడెంటు కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ జి. రాజేశ్వర రెడ్డి సభ్యులుగా వుంటారు. జిల్లా ఉద్యోగ సాధక కేంద్రం అధికారి సభ్యుడు, కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, జులై 8:—

బంగారం తులం రూ.	615.00
వెండి 1 కిలోగ్రాం	1150 00
,, 10 గ్రాములు	12-00

బొంబాయి, కలకత్తాలలో

బొంబాయిలో ఈ రోజు హోల్‌సేలింగ్ ధరలు ఇట్లా వున్నాయి:

స్టాండర్డ్ బంగారం	(రెడి)	రూ. 545
వెండి	(రెడి)	రూ. 1175
కలకత్తా—వెండి		రూ. 1170

బొంబాయి నూనెగింజల మార్కెట్

బొంబాయి, జూలై 7:—

ఆముదం గింజలు	(జులై)	—
,,	(సెప్టెం)	170—50
అవిశ గింజలు	(జులై)	—
,,	సెప్టెం	122—00
నువ్వులగింజ	(జులై	1235—00
,	(సెప్టెం)	1220—00
పత్తిగింజలు		—

యూనిట్ ట్రస్ట్

బొంబాయి. జూలై 8: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ల ధరలు జులై 31 వరకు బలా నిర్ణయించబడినవి. అమ్మకం రూ.10—25. కొనుగోళ్లు ఈ నెలలేవు.

ఆలయ ధ్వజం పునఃప్రతిష్ఠ కృషి

ఆళ్ళగడ్డ, జులై 7: ఆళ్ళగడ్డలో శ్రీ అమృతలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఇటీవల శ్రీ కె. మల్లికార్జునశాస్త్రి ఆధ్వర్యాన ఆళ్ళగడ్డ తాలూకా విశ్వహిందూపరిషత్తు సభ్యుల సమావేశం జరిగింది.

సమావేశంలో సభాధ్యక్షుడు మాట్లాడుతూ అమృతలింగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజం భిన్నమైనందున త్వరలో గ్రామంలో విశాలాలు సేకరించి వేదోక్తంగా పునఃధ్వజ ప్రతిష్ఠ జరిపించాలని కోరారు. శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల్లో కూడా ధ్వజ ప్రతిష్ఠ జరిపించాలని ఆయన తెల్పారు.

శ్రీ వి. బి. వి. వసంతరాయలు శ్రీశైలంలో జరిగిన శ్రీ శివాజి త్రిశతజయంతి మహోత్సవ కార్యక్రమాలను గురించి విశదీకరించారు. డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, శ్రీ కె. చిన్న వెంకట సుబ్బయ్య ప్రసంగించారు. శ్రీ అమరావతి శంకరయ్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

లెవీ ధాన్యం యివ్వని రైతులకు జైలు శిక్ష

పీరాల, జులై 7: లెవీధాన్యము వెల్లించవలసిన తహసీల్దారు పెరం గ్రామ కాపురస్తుడు శ్రీ గాలయ్య, నరసింహం, ఇంకొలు గ్రామ కాపురస్తుడు శ్రీ వి. ఆంజనేయులుకు పీరాల అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి 40 రోజులు—20 రోజుల శిక్ష విధించారు.

పీరాల తహసీల్దారు శ్రీ లక్ష్మయ్య చేసిన పిర్యాదుపై వీరికి ఈ శిక్ష విధించారు.



CIL-281 TEL



మీ వరి పంటకు చాలామంది శత్రువులు వున్నారు కాని అసలైననేస్తము ఒక్కరే.

సైథియాన్* 50 ఇసి మరియు 5% డస్ట్

సైథియాన్* రెండురకాల సురక్షితము. గుణవంతము, పొదుపైనది.

వరి మీకు చాలా ముఖ్యమైన ఆహారము. కాని తాటాకు తెగులు, కాండపు తెగులు, పచ్చనల్లి, దీపపుపురుగు ఇంకా ఇతర కీటకములకు శాదు, క్రమమీకు ఫరితము వాటికి ఎందుకు దక్కలి? సైథియాన్ పొందండి. హానిచేసే కీటకములు, తెగుళ్ళను నాశనముచేయటానికి దీనిని వాడండి. మీ వరి పంటలాభాలను పెంచుకోండి. సైథియాన్‌ను మీ ప్రియమిత్రునిగా చేసుకోండి.

సైథియాన్* ధాన్యంతో కొట్టాము నింపండి ధనంతో ఖజానా పెంచండి.

సయనమిడ్—వ్యవసాయ రసాయనక రంగంలో ప్రపంచప్రసిద్ధిచెందిన పేరు

CYANAMID

వ్యవసాయ విభాగం
సయనమిడ్ ఇండియా లిమిటెడ్
పో. బ. నెం. 9109, బొంబాయి 400 026
* రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్స్ ఆఫ్ అమెరికన్ సయనమిడ్ కం., వేస్. ఎస్. జె., యు.ఎస్.ఎ.

స్టాకిస్టులు: (1) ఇన్‌పెర్ ఏజెన్సీస్, 3-5-822, హైదర్‌గూడ, హైదరాబాద్-2 ఫోన్: 36651
(2) రామ్‌మోహన్ ఎంటర్‌ప్రైజెస్, పోస్టుబాక్స్ నెం. 384, ఏలూరురోడ్ విజయవాడ-2. ఫోన్: 76557

జామా
నూనెరబ్-ఇన్‌హేలర్
ZAMA
ఆమర్ పోబా
సర్దుబాటు 3 పొంటాయి 16 మెదలైనవాటికి

కావలెను

10th Passed or Failed

విద్యార్థులు రేడియోవ్యాపారపాక్సరింగుఫర్ము లో రేడియోనంస్థలోపనిచేయుటకు రేడియో మెకానిక్స్ (టాయినింగ్‌కుదరఖాస్తులు కోరబడుచున్నవి. (పాస్కెట్స్‌కురు 1 ఎం.ఒ. చేయవలెను. N. Mastan Rao, Principal, L.R.E. College (Govt. Licenced) Arundelpet, 1st line, Guntur-2

ప్రకటన

మా క్లయింటు, ప్రస్తుతము విజయవాడలో నున్న రాజులపూడి కృష్ణమోహన్‌రావు S/O నారాయణమూర్తిగారి సంజాయిషీ ప్రకారం తెలియ చేయునదేమనగా:

పాలకొల్లు గ్రామములోని RS. 70/4 లో 0.40 సెంటులు జరీబు తోటRS 71/6 లోని చెరువులో జాయింటు పాక్కుగల 0.10 సెంటుల వెరసి 0.50 మా క్లయింటు సర్వ సంపూర్ణ పాక్కులుగల స్థిరాస్తిని కొండేటి వెంకట నారాయణగారి భార్యా రామసూర్యకుమారి తనదైనట్లుగా విక్రయించ ప్రయత్నములో నున్నట్లు తెలియుచున్నది. ఆమెకు ఆ ఆస్తియందెట్టి పాక్కులులేవన్ని ఎవరైనా ఖరీదుచేసే యడల వారు నష్టపోవుదురని, వారికెట్టిపాక్కులు సంక్రమింపవని యిందు మూలముగా తెలియచేయడమైనది.

తాడంకి వెంకటపురుషోత్తమరావు.
అడ్వొకేటు.
విజయవాడ, తేది 7—7—75.



అస్తమయం

నా ధర్మపత్ని
శ్రీమతి రామరాజేశ్వరి,
నన్ను యిద్దరు కుమారులను అశేష బంధు మిత్రులను దుఃఖసాగరమున ముంచి 1—7—1975 తేదీన స్వర్గస్థులైనది.
12—7—1975 శనివారం మా స్వగృహమున, కాకినాడలో పెద్ద కర్మ జరుపబడును.
ఇట్లు,
ఎం. ఎస్. సంజీవరావు
M. P.
కాకినాడ.

హిందుస్థాన్ జింక్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
విశాఖపట్నం జింక్ శుద్ధి కర్మాగారము
విశాఖపట్నం—530015
No. 100 (100) VZS/75-Adms. dt. 3—7—1975

ఎంప్లాయ్‌మెంట్ నోటీసు

విశాఖపట్నం జింక్ స్మెల్టర్ ప్రాజెక్టులో అసిస్టెంట్ అకౌంటెంట్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉండవలసిన అర్హతలు, అనుభవము, వయసు, వగైరాలు ఈ క్రింద తెలియజేయడమయినది:—

(1)	ఉద్యోగం పేరు	....	అసిస్టెంట్ అకౌంటెంట్
(2)	ఖాలీ సంఖ్య	....	ఒకటి మాత్రము
(3)	జీతం స్కేలు	....	రు. 355—20—655 మరియు అంతకు ఉద్యోగులకు ఎప్పటికప్పుడు వర్తించు ఇతర సాధారణ అలవెన్సులు.
(4)	అర్హతలు	....	ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా / లండన్ యొక్క ఫైనల్ పరీక్షను ఉత్తీర్ణులయి ఉండవలయును.
(5)	అనుభవము	....	కోరదగినవి:— కాస్ట్ అకౌంట్స్, బడ్జెట్, కన్‌స్ట్రక్షన్ అకౌంట్స్ మరియు ఫైనాన్షియల్ అకౌంట్స్‌లో రెండు సంవత్సరముల అనుభవము.
(6)	వయసు	....	1—7—1975 నాటికి 35 సంవత్సరములు

అర్హతలున్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఈ క్రింది వివరములతో ధాళ్లు చేయు కోరడమయినది:—

1. పూర్తి పేరు (పెద్ద అక్షరములలో)
2. తండ్రి పేరు
3. అర్హతలు
4. అనుభవము
5. వయసు
6. ప్రస్తుత చిరునామా
7. శాశ్వత చిరునామా
8. షెడ్యూలు కులములు షెడ్యూలు గిరులకు లేక వెనుకబడిన వారికులు లేదా వివరాలు

విశాఖపట్నం జింక్ స్మెల్టర్ ప్రాజెక్టుకు లాండ్ లేజర్ పనికి చెంది ఉన్నట్లయితే— ఆ వివరములు.

గవర్నమెంటు, క్వాజీ గవర్నమెంటు మరియు ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న వారు తమ దరఖాస్తులను తమపై అధికారుల ద్వారా పంపవలెను.

దరఖాస్తులకు అర్హతలు, వయసు, అనుభవము వగైరాలకు సంబంధించిన అటెస్టు చేసిన ట్రూ కాపీలను జులర్డ్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, విశాఖపట్నం జింక్ స్మెల్టర్ (పోస్టు), హిందూస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నం 530015కు 21.7.75 లేదీన ఆలోగా అందునట్లు పంపు చేయవలెను.

మంచిగా ఎటువంటి దరఖాస్తులు అనుమతింపరు.

కె. పళ్ళుగవేల్,
అడ్మినిస్ట్రేటివ్ మేనేజరు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna. Phones 36992. 35867.